# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 08, డిసెంబర్ 2025 | 16 పేజీలు






16వ పేజీలో...

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్ పమేలా సత్పతి



2 లో..

# కార్పొరేషన్‌లో.. కుక్కల బెడద

**పెట్రేగిపోతున్న శునకాలు**

**మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం**

**భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలు**

**బల్దియాకు విన్నపాల వెల్లువ**

**సిటీ ఉంది...స్మార్ట్ ఏది?**

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** స్మార్ట్ సిటీ....రోజు రోజుకు పెరుగుతున్న జనాభా... విస్తరిస్తున్న నగరం....అభివృద్ధి చెందుతున్న కాలనీలు...అంతా బాగున్నట్టే అనిపిస్తున్నా అక్కడక్కడా జరుగుతున్న ఘటనలు తలుచుకుంటే మాత్రం ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నట్లు సమాచారం......నిఘా నేత్రం నీడన నిద్రిస్తున్న నగరంలో వీధి కుక్కల భాగోతం విశృంఖలంగా కరాళ నృత్యం చేస్తున్న ఘటనలు ప్రతీ వాడలో వినిపిస్తున్నాయనే ఆరోపణలు లేకపోలేదు.వీధి కుక్కల బెడదతో గాయాల పాలయ్యే ఘటనలు రోజుకు అరా ఒకటి వినిపిస్తున్నా నగరంలో గత నెల కుక్కలు వెంబడించడంతో బండిపై నుండి పడి తీవ్ర గాయాలపాలైన వ్యక్తి డిసెంబర్ 2న మృతి చెందడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది...వీధి కుక్కల స్వైర విహారంపై వార్త ప్రత్యేక కథనం....

### సాయంత్రం బౌ బౌ భయం:

వీధి కుక్కల బెడదతో నగర వ్యాప్తంగా సాయంత్రం సమయంలో బయటకు రావాలంటే ఎక్కడ కుక్కలు దాడి చేస్తాయో అని సామాన్య ప్రజలు భయపడే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి... వీధి కుక్కలు ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ నడిచి వెళ్ళే వారిని, వాహనాలపై వెళ్ళే వారిని వెంబడిస్తూ దాడి చేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.. చిన్న పిల్లలను ఇంట్లో నుండి బయటకు తీసుకురావాలన్నా భయపడే పరిస్థితులు నగరంలో చాలా వరకు వీధుల్లో కనిపిస్తున్నాయి...

### శానిటేషన్ ఏం చేస్తున్నట్టు...?

నగర వ్యాప్తంగా ఉన్న వీధి కుక్కల బెడద తీర్చాల్సిన బాధ్యత ఉన్న శానిటేషన్ విభాగం అసలు ఎక్కడుంది అని



2 లో..

# పేదల రుణం తీర్చుకుంటా...

**కమలాపూర్ గౌరవం కాపాడతా....**

**గూడూరులో ఎంపి ఈటల భావోద్వేగ ప్రసంగం**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** పేదల రుణం తీర్చుకొని కమలాపూర్ గౌరవం కాపాడతా అని ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం కమలాపూర్ మండలంలో గూనిపర్తి, అంబాల, శ్రీరాముల పల్లి, గూడూరు, శంభునిపల్లి, ఉప్పల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బుడిగ శోభ గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి వనజ కళాధర్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని వార్డు మెంబర్లు అందరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.


# చిరుత పులి దాడిలో ఆవు మృతి

**లింగంపేట అటవీ ప్రాంతంలో ఘటన**

చందుర్తి డిసెంబరు7 : ప్రభాతవార్త

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చిరుతపుడి దాడిలో ఆవు మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన లాండే సంతోష్ అనే రైతు రోజు మాదిరిగానే పొలం వద్ద ఆవును కట్టేసి ఇంటికి వచ్చాడు. చిరుత పులి అవును ఎత్తుకేల్లి చంపిందన్నారు .ఆవు విలువ దాదాపు 80 వేయిలకు పైగా ఉంటుందన్నారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదు





2 లో..

## కార్పొరేషన్‌లో కుక్కల బెడద

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలు మాట్లాడుకోవడం ప్రతీ వీధిలో కనిపిస్తుందంటే అతిశయోక్తి కాదేమో... శానిటేషన్ ఉద్యోగుల విధుల్లో వీధి కుక్కలను కట్టడి చేసే బాధ్యత కూడా ఉంటుందని ఉద్యోగులు మరిచిపోయారేమో అని వక్క విభాగం ఉద్యోగులే గుసగుసలాడటం గమనార్హం...

**ఎబీసీ ఎం చెబుతుంది...?**

అనిమల్ బర్త్ కంట్రోల్(ఎబిసి) యాక్ట్ 2023 ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని సంబంధిత అధికారులు చెప్పడం విమర్శలకు దారితీస్తుంది. అసలు ఏబీసీ ఎం చెపుతుంది,ఎలా అమలు చేస్తున్నారో, చేయబోతున్నారో కాస్తయినా ప్రజలకు వివరిస్తే బాగుంటుందని ఎబీసీ చట్టం పై అవగాహన ఉన్న సీనియర్ సిటిజన్లు వారి అభిప్రాయం వెలువరుస్తున్నారు... భారతదేశంలో కుక్కల చట్టాలలో ముఖ్యమైనది జంతు జనన నియంత్రణ నియమాలు 2023, ఇది జంతు హింస నివారణ చట్టం,1960 ( జంతువుల పట్ల క్రూరత్వం నిరోధక చట్టం, 1960) కింద వీధి కుక్కల జనాభాను మానవతా పద్ధతిలో నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. రేబిస్ వంటి వ్యాధులను అరికట్టడానికి ఉద్దేశించబడింది. దీని ప్రకారం కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజ్ చేయడం (న్యూటర్), టీకాలు వేయడం, తిరిగి అదే ప్రదేశంలో వదిలివేయడం జరుగుతుంది. వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు చేసి, 5 రోజులు వాటి బాగోగులు చూసి, మళ్ళీ టెర్రిటరీలో వదిలేయడంతో ఎప్పటిలాగే సమస్య మొదటికి వస్తుందనేది వారికి తెలిసినా, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేది అంతుచిక్కని ప్రశ్నలాగే మిగిలింది..

**ఏం జరుగుతుంది...?**

దాదాపు 2019 సంవత్సరంలో మొదలు పెట్టిన ఎబిసి తరువాత సంవత్సరాలలో అంతే కచ్చితంగా అమలవుతుందా...? 2019 నుండి 2025 వరకు దాదాపు 6 సంవత్సరాల కాలం శానిటేషన్ విభాగం కచ్చితంగా ఏబీసీ అమలు చేస్తే ఎందుకు వీధి కుక్కలు నగర వ్యాప్తంగా కుప్పలు తెప్పలుగా పెరుగుతున్నాయనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి... నమ్మకమైన సమాచారం ప్రకారం పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఏబీసీ అనేది సరిగా అమలు జరగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సంవత్సరానికి 10 నుండి 20పిల్లలకు జన్మనిచ్చే శునకాలు ఒక సారి కాన్పులో 5 సంవత్సరాలకి సరిపడే వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి... శానిటేషన్ విభాగం ఇలాగే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటే రాబోయే కొద్ది సంవత్సరాలలో స్మార్ట్ సిటీ కాస్తా డాగ్స్ సిటీగా మారుతుందనడంలో అతిశయోక్తి లేదేమో.. నగరంలో దాదాపుగా 25 వేలకు పైగా వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు...ఇలాగే ఉంటే సంవత్సర కాలంలో తక్కువలో తక్కువ శునకాల సంఖ్య లక్ష దాటినా ఆశ్చర్యపోనవసరం లేదేమో....!ఇప్పటికైనా నగర వైభవాన్ని పెంచడంలో భాగంగా వీధి కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం దిశగా బల్దియా అధికారులు చర్యలు తీసుకోవాలని జనాలు కోరుకుంటున్నారు...ఇప్పటికైనా శానిటేషన్ విభాగం వీధి కుక్కల బెడద తప్పించేందుకు శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు...

**కుక్కల బెడద తీవ్రంగా ఉంది: గుడిపాటి జితేందర్ రెడ్డి(బిజెపి నాయకుడు)**

కరీంనగర్ కార్పొరేషన్ 38వ డివిజన్ లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది... కుటుంబంతో కలిసి బయటకు వెళ్ళాలన్నా భయపడే పరిస్థితి రావడం ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన విషయం. గత నెలలో గాయపడ్డ వ్యక్తి, నెల రోజుల పోరాటం తరువాత చనిపోవడం బాధ కలిగించే పరిణామం.సంబంధిత శాఖల అధికారుల చేతులకంటిన ఈ రక్తం మరకలు ఏ గంగలో కడిగితే పోతాయి.. పోయిన ప్రాణం ఎలా తిరిగి వస్తుంది... ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు కళ్ళు తెరిచి కుక్కల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా..

# పేదల రుణం తీర్చుకుంటా...

ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి వనజ కళాధర్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి, వార్డు మెంబర్లను సైతం భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

**-- గుండెల్లో గౌరవించండి.. కాళ్ళు మొక్కడం మంచిది కాదు...**

ఈటల రాజేందర్ తన ప్రసంగంలో ఆత్మగౌరవాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. "గౌరవం ఉంటే గుండెల్లో ఉండాలి తప్ప కాళ్ళు మొక్కే పద్ధతి మంచిది కాదని, నా జీవితంలో నా తల్లిదండ్రుల కాళ్లకు తప్ప మరెవరి కాళ్ళు మొక్కలేదు" అని అన్నారు. పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపిడిఓ ఆఫీసులలో ప్రజలకు ఏదైనా పని పడితే, ఆ పనులన్నీ చేయించే బాధ్యత వనజ కళాధర్ పై ఉంటుందని భరోసా ఇచ్చారు. రెండేళ్లుగా నియోజకవర్గానికి రాకపోయినా, ఫీజులు, ఆసుపత్రి ఖర్చులు, ఉద్యోగాల కోసం వచ్చిన వారికి తాను సేవ చేయడం ఆపలేదని తెలిపారు.

**-- గ్రామ అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం... కాంగ్రెస్ పై విమర్శలు....**

గత ఎన్నికల ఫలితాలను గుర్తు చేస్తూ, తాను తెలంగాణలో 45 నియోజకవర్గాల్లో ప్రచారం చేశానని, కేసీఆర్‌ను ఓడగొట్టాలని గజ్వేల్ కూడా వెళ్లానని, అక్కడ ఎక్కువ ఓట్లు వచ్చాయని అన్నారు. హుజురాబాద్‌లో మాత్రం చచ్చిపోతామని బెదిరిస్తే ఓట్లు వేసి గెలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి పని కూడా చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఒక్క రూపాయి కూడా లేదని, సర్పంచులు గెలిచినా బిల్లులు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఉపాధి హామీ పైసలు, గ్రామ పంచాయతీ బిల్డింగులు, అంగన్ వాడి భవనాలు, స్మశానవాటికల వంటి అన్నిటికి డబ్బులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బియ్యం విషయంలో కేజీ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే, 5 కేజీలు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని గుర్తు చేశారు. అయితే గుడి, బడి, సీసీ కెమెరాలు, మట్టి రోడ్ల కోసం తాను హామీ ఇచ్చిన పనులకు ఎక్కడి నుండైనా పైసలు తీసుకువచ్చి పూర్తి చేసే ప్రయత్నం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

**-- కమలాపూర్ నా జన్మభూమి... మల్కాజ్ గిరి కర్మభూమి...**

కమలాపూర్, హుజురాబాద్‌తో తన 25 ఏళ్ల బంధాన్ని గుర్తు చేసుకున్నారు. "ఇది నా కన్న గడ్డ.... ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే... ఇది జన్మభూమి అది కర్మభూమి" అని అన్నారు. మల్కాజ్ గిరిలో 4 లక్షల మెజారిటీతో గెలిచానని, అక్కడ ప్రజలు తనను కాపాడుకోవాలని, తాను ఉంటేనే పేదలకు అండగా ఉంటాడని నన్ను గెలిపించారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు వాళ్ళ రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. రాబోయే కాలంలో గ్రామం గొప్పగా ముందుకు పోవాలంటే సర్పంచ్ అభ్యర్థి బండి వనజ కళాధర్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, బిజెపి నాయకులు, రిటైర్డ్ టీచర్స్ మురళి, సదానందం, మధు, శ్రీనివాస్, వినయ్, మధు, వార్డు సభ్యుల అభ్యర్థులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చిరుత పులి దాడిలో ఆవు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

కోవాలని గ్రామస్తులు కోరారు. అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ లింగంపేట శివారులో అటవీ ప్రాంతంలోని కొత్త కుంట వద్ద ఆవును చిరుత పులి హతమార్చిన విషయం వాస్తవమే అన్నారు. బాధిత రైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందజేస్తామన్నారు. ఆవు కళేబరాన్ని పశువైద్యాధికారులతో పోస్టుమార్టం చేయిస్తున్నట్లు తెలిపారు. చిరుతపులి దాడితో లింగంపేటలో భయాందోళనలు నెలకొన్నాయి.

## సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల నిఘా

గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పంచాయితీ ఎన్నికల సందర్భంగా మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నారు. ఈనెల 11న మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ పోలింగ్ జరగనుండగా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించే క్రమంలో ముందస్తుగా కొన్ని గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. మండలంలోని గూడూరు, గుండెంగ, పొనుగోడు, ఏపూరు, గన్యచక్ర తండా, తేజావత్ రామ్ సింగ్ తండా గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఊట్ల, మట్టేవాడ, శ్రీ హనుమాన్ తండా గ్రామాలను నక్సల్స్ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి అక్కడ మరింత ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో సి ఆర్ పి సి 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాల నుండి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ట్రబుల్ మాంగర్స్, షీటర్స్, పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ గా గుర్తించిన 290 మందిని ఇప్పటికే బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఎస్సై గిరిధర్ రెడ్డి కోరారు.

## ప్రశాంతఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

**డిఎస్పి కృష్ణ కిషోర్**

నర్సింహులపేట, డిసెంబర్07 ప్రభాతవార్త



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు మరియు ప్రజలందరూ సహకరించాలని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. ఆదివారం నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా రెచ్చగొట్టే ప్రసంగాలు, సామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారాలు షేర్ చేయకూడదని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీఓ కిన్నర యాకయ్య, సిఐ గణేష్, ఎస్సై మాలోత్ సురేష్ వివిధ రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

## అమ్మ అనాథాశ్రమం..కొడుకు ప్రజాక్షేత్రం

**కన్నతల్లి బాగోగులు చూడలేని కొడుకు**

**అందరూ ఉన్న అనాథను చేసిన కొడుకు కోడలు**


**ఊరుకోసం నేనంటూ రాజకీయ రంగప్రవేశం**

**తల్లికి అన్నం పెట్టనోడు ఊరునేం ఉద్ధరిస్తాడంటున్న జనం**

వరంగల్ సిటీ డిసెంబర్7 ప్రభాతవార్త



మానవత్వాన్ని మంట కలిపి అందరూ ఉన్నా ఏ దిక్కు లేని అనాథగా కన్న తల్లిని చేసి ప్రజా క్షేత్రంలోకి అడుగు పెట్టాడు ఓ తనయుడు. సుమారు సంవత్సర కాలం పాటు అనాథాశ్రమంలో తల్లిని ఉంచి భార్య, పిల్లలతో సంతోషంగా జీవనం సాగిస్తున్నాడు. కని పెంచిన తల్లి ప్రేమ కొడుకుకు మాత్రం బారం అయ్యింది. కన్న తల్లి మాత్రం పుట్టేడు దుఃఖంతో కుమిలి పోతుంది. కాటికి దగ్గర పడ్డ కన్నతల్లిని దగ్గరుండి బాగోగులు చూసుకోవాల్సిన కొడుకు కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో వంచనగిరి గ్రామానికి చెందిన కొమ్ముల ఎల్లమ్మ మాత్రం నా కోసం తప్పకుండా నా బిడ్డ వస్తాడని ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. తన కొడుకు మాత్రం ఎవరు చూసుకొని విధంగా తన తల్లిని పైసలు ఖర్చు పెట్టి అనాథాశ్రమంలో దర్జాగా చూసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాననే ధీమాలో ఉన్నాడు కాబోలు. దర్జాగా కాలర్ ఎగురవేసి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టి సర్పంచ్ ఎన్నుకలకు నేను సైతం ఊరు కోసం అంటూ స్వరం వినిపిస్తున్నాడు. వంచనగిరి సర్పంచ్ ఎన్నికల బరి లో తన భార్యతో నామినేషన్ వేయించినట్టు గ్రామస్థులు, బంధువులు చర్చించు కుంటున్నారు. సర్పంచి బరి లో ఉన్న లేకున్న రాజకీయ చైతన్యం కల్గిన వ్యక్తి, సామాజిక స్పృహ కల్గిన వ్యక్తి కాదా. వృద్ధాప్యంలో తల్లిని దగ్గరుండి యోగక్షేమాలు చూసుకొని కొడుకు ఊరును ఏం ఉద్ధరిస్తాడు ఊరు జనం ముక్తకంఠంతో గళం వినిపిస్తున్నట్లు సమాచారం. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు అనుభవించడం తెలుసు తల్లిని చూసుకోవడం తెలువదా అని వృద్ధుల సంక్షేమ సంఘాలు, ప్రజా సంఘాలు, గ్రామస్తులు మండి పడుతున్నారు. వృద్ధుల రక్షణ చట్టాలు అమలు చేసి కొడుకు పై చర్యలు తీసుకోవాలని వృద్ధాప్య సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, పలువురు కోరుతున్నారు.



## ఓటమితో నిరాశవద్దు.. సాధనచేసి విజయం సాధించాలి

### - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :

గెలిచిన విద్యార్థులు మరింత కృషితో పైస్థాయి పోటీల్లో ప్రావీణ్యం సాధించాలని, అదేవిధంగా ఓటమిఎదురైన వారు నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో సాధనచేసి భవిష్యత్‌లో విజయం సాధించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. జనగామ జిల్లాకేంద్రంలో గుడాల భూమయ్య జ్ఞాపకార్థం గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ పోటీలకు ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. చెస్ పోటీల్లో 20పాఠశాలలకు చెందిన 101మంది విద్యార్థులు పాల్గొని వారు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈసందర్భంగా పోటీల్లో అగ్రస్థానం పొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి వారికి సైకిళ్ల బహుమతులుగా అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గెలిచిన విద్యార్థులు మరింత కృషితో పైస్థాయి పోటీల్లో ప్రావీణ్యం సాధించాలని, అదేవిధంగా ఓటమిఎదురైన వారు నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో సాధనచేసి భవిష్యత్‌లో విజయం సాధించాలని తెలిపారు. చెస్‌పోటీల్లో గెలుపొందిన విద్యార్థులలో సెయింట్ మేరీస్‌హైస్కూల్‌కు చెందిన ఆర్.నిహాల్, బి.మనిషా, సెయింట్ ఆన్స్ హైస్కూల్‌కు చెందిన పి.అభినవ్, నారాయణ స్కూల్‌కు చెందిన కె.సహస్ర, కె.సాక్షర, గీతాంజలి హైస్కూల్‌కుచెందిన పి.సంజయ్ ఉన్నారు. కార్యక్రమంలో గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్‌చైర్మన్ గుడాల శ్రీనివాస్, కోచైర్మన్ గుడాల వేణు, గుడాల శ్రీధర్, పంతులుప్రభాకర్, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ - విశ్వకర్మ పట్టణ కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దిగోజు నరసింహచారి ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా సుద్దోజు నరసింహచారి, ఉపాధ్యక్షులుగా మహంకాళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగా కోడూరి కార్తీక్, గౌరవ అధ్యక్షులుగా కోడూరి రాములు, కోడూరి వెంకటచారి, మహంకాళి వెంకటయ్య, కోడూరు సిద్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు ఉపాధ్యక్షులు మండల కమిటీ సభ్యులకు సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘంసభ్యుల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఎవరికీ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి ప్రశాంత్, మహంకాళి ఉపేందర్, మహంకాళి యాదగిరి, మేడోజు శ్రీనివాస్, గద్దోజు మల్లేశం, గొల్లపల్లి ఉపేందర్, మహంకాళి ఉపేందర్, తంగళ్ళపల్లి రమేష్, మడిపోజు వెంకటేశ్వర్లు, మడిపోజు ఆంజనేయులు, కోడూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






## బావిలో దూకి వివాహిత ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన ఓవివాహిత బావిలో దూకి ఆత్మహత్య కు పాల్పడింది. పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ఎల్లమ్మ రోడ్ కు చెందిన ఆడెపు రచన (23) అనే మహిళ అత్తగారు వేధింపులతో గత కొద్ది కాలంగా తల్లి గారి ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిన రచన ఆ కాలని శివారులో గల ఓ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ముక్కిన బియ్యాన్ని బుక్కి 33 గొర్రెల మృతి

### మరో 45 గొర్రెల పరిస్థితి విషమం

### రామన్నపేటలో కొనసాగుతున్న చికిత్స

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో ముక్కి పోయిన బియ్యాన్ని తిని ఆదివారం 30 గొర్రెలు మృతి చెందాయి, మరో 45 గొర్రెలు అస్వస్థతకు గురి కాగా, వాటికి పశు వైద్యాధికారులు చికిత్స అందిస్తున్నారు, వివరాల్లోకి వెళ్తే,,, రామన్నపేటకు చెందిన తాడుక గంగారం, దండుక మల్లేశం కు చెందిన 150 గొర్రెల మంద శుక్రవారం ఓ రైస్ మిల్ సమీపంలో ఉన్న పాడైపోయిన బియ్యంను తిన్నాయి, అట్టి పాడైన బియ్యం మోతాదుకు మించి తినడంతో కొన్ని గొర్రెలు ఆదివారం అజీర్ణంతో




తీవ్ర అస్వస్థతకు లోనై ఇద్దరికి చెందిన 33 గొర్రెలు మృతి చెందాయి, దీనితో వారు వెంటనే పశు వైద్యులకు సమాచారం అందించడంతో, ఆదివారం వెటర్నరీ అధికారి రాజ్ కుమార్ గ్రామానికి వెళ్లి గొర్రెల పరిస్థితిని పరీక్షించారు, ఈ సందర్భంగా, గొర్రెల మందలోని మరికొన్నిటికీ కూడా ఎసిడిటీకి గురై పరిస్థితి విషమంగా ఉండడంతో వాటిని రక్షించేందుకుగాను వెంటనే షెడ్ లోనే 45 గొర్రెలకు సెలైన్లు పెట్టి చికిత్స ను అందించారు, కాగా, బియ్యం మోతాదు మించి బుక్కడం వల్లనే అవి అజీర్ణం, ఎసిడిటీ కావడంతో పరిస్థితి విషమించడంతో గొర్రెలు చనిపోయాయని, మందలోని కొన్ని గొర్రెలు నామమాత్రంగా తినడం వల్ల వాటికి ఎఫెక్ట్ కాలేదని, చనిపోయిన గొర్రెలకు పోస్టుమార్టం కూడా చేసినట్లు మండల వైద్యాధికారి రాజకుమార్ వెల్లడించారు, కాగా, ఈ సంఘటన తో గొర్ల మంద యజమానులు రోధిస్తున్నారు, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసే ఆదుకోవాలని వారు కోరుతున్నారు,

## ఈశ్వరాచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

బిసి రిజర్వేషన్లపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరికి మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరా చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈనెల 5న ఈశ్వరాచారి మరణిస్తే ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం బలహీన వర్గాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి అద్దం పడుతుంది కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చారి మరణంతో అనాథలైన ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఎక్స్‌గ్రేషియాతో పాటు భార్యకి ఉపాధి, పిల్లలకి విద్యను అందించే



విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలు ముఖ్యంగా యువత సమస్యల పరిష్కారంకోసం, హక్కుల సాధన కోసం ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేయాలి కానీ క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలు లాంటి విపత్కర చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలు, కులసంఘాలు ఈశ్వరాచారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట, డిసెంబర్7, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ కార్యదర్శి ఎండి చిన్న భాష నరేంద్ర ప్రసాద్ కల్పన స్వప్న సూరయ్యతోపాటు మరికొంతమంది ఉన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎటుకూరి జయరాజు,మాజీ జెడ్పీటిసి.ఎటుకూరి బాలేజోజి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుదోట అర్లయ్య, మాజీ ఉపసర్పంచ్. జోజి.రా ఎయేలు, సర్పంచ్.అభ్యర్థి.బోడ సేవ్య తదితరులు పాల్గొన్నారు.కాగా మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగరబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోకు,సర్పంచ్ అభ్యర్థి ధారా రంజిత్‌ల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

## హుజురాబాద్ లో పిడిఎస్ బియ్యం పట్టివేత

### -- ఆటోల సీజ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుజామున పిడిఎస్ బియ్యాన్ని విక్రయిస్తున్న రెండు ఆటోలను పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ప్రభాకర్ కథనం ప్రకారం హుజురాబాద్ కేంద్రంగా వివిధ మండలాల నుండి పిడిఎస్ బియ్యాన్ని వివిధ గ్రామాల్లో కొనుగోలు చేస్తున్న పలువురు వ్యాపారస్తులు హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లి లో గల వీరాంజనేయ ట్రేడర్స్ కు చెందిన శ్రీ లక్ష్మి రైస్ మిల్లులో నిలువ ఉంచారన్న సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి శ్రీ లక్ష్మి రైస్ మిల్ వద్ద మాటు వేయగా ఆదివారం తెల్లవారుజామున రెండు ఆటోలలో ఆరు క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తీసుకొని గంటు మల్లేష్, బత్తుల కుమార్ అనే మారు వ్యాపారులు శ్రీ లక్ష్మి మిల్లుకు వచ్చారు. వారిని పట్టుకుని విచారించగా వారు గత నెల 30, ఈనెల 1న కూడా తాము బియ్యం తీసుకొని వచ్చామని, ఆదివారం కూడా బియ్యం తెచ్చామని, దీనికి మధ్యవర్తిగా ఎడ్ల రమేష్ వ్యవహరిస్తారని అన్నారు. కాగా మిల్లు లోపట 300 కింటాల పైన పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నాయి. కాగా పట్టుకున్న బియ్యాన్ని టాస్క్ ఫోర్సు అధికారులు సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. మిల్లు యజమాని మనోహర్ కు పిడిఎస్ బియ్యం కొనుగోలు లో సంబంధం ఉందా లేదా అన్న విషయం విచారణలో తేలుతుందని వారన్నారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, ఎస్ఐ జంపయ్య, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇల్లందుల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శివాలయానికి రూ.21వేల 116 విరాళం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతి మాత ఆలయం లో రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి పట్టణానికి చెందిన కన్నెస్వామి అయిండ్ల గణేష్అనూష.. దంపతుల పుత్రుడు ..చి. రిషి జన్మదిన సందర్భంగా రూ. 21వేల 116 విరాళంగా సమర్పించారు. ఈనెల 13వ తేదీ శనివారం ..ఉత్తర నక్షత్ర వేడుకలు నిర్వహించబడుతున్నాయని, ఈ అయ్యప్ప గిరి ప్రదక్షిణకు స్వాముల తో పాటు భక్తులందరూ పాల్గొనాలని ఆలయ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులతోపాటు అయ్యప్ప దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో భాగంగా పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ఈనెల 11న జరగబోయే మొదటి విడత సర్పంచ్ ఎలక్షన్లో భాగంగా ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్స్ నిర్వహించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డిఎస్పి ఏ.రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలో నాగులపేట, సంగెం, మోహనరావుపేట, చిన్న మెట్టుపల్లి, మాదాపూర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ ఆదివారం నిర్వహించారు. రాబోయే సర్పంచ్ ఎలక్షన్లో ప్రజలు అందరూ ధైర్యంగా ఎవరికి భయపడకుండా ఓటు ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి ,రామచంద్రం, కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్లవాక్ ఇన్ డ్రైవ్

### 10 ప్రైవేట్ కార్పొరేట్ బ్యాంకులలో ఉద్యోగాలు“సంవత్సరానికి 2.25 నుండి 7.2 లక్షల వరకు జీతం“

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 9 మంగళవారం 16 వ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించ బడుతుందని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ లో 55 కలిగి ఉండి 26 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని, ప్లేస్మెంట్ డ్రైవ్ రోజున ఉదయం 10:30 గంటల వరకు మీయొక్క రెస్యూమ్ తీసుకొని కళాశాలకు రాగలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని, సమయం వృధా చేయకుండా ఏదైనా ఒక ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండాలని అన్నారు. మార్కులు సాధించడం మీ గొప్పతనం, కానీ ఉద్యోగాల కొరకు మీ దగ్గరికి మన ఊరికి కంపెనీలను తీసుకురావడం అరుణోదయ డిగ్రీ కళాశాల గొప్పతనం అని అన్నారు. ఇప్పటివరకు 15 క్యాంపస్ డ్రైవ్లు నిర్వహించడం జరిగిందని, డిసెంబర్ 9వ తేదీ మంగళవారం రోజున 16వ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గురుకుల విద్యార్థులకు వేడి నీటి సౌకర్యం కల్పించాలి

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళా శాలలోని విద్యార్థులకు వేడి నీటి సౌకర్యాన్ని కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తిని కోరారు మేరకు పేరెంట్స్ కమిటీ సభ్యులు వెళ్లి ఎమ్మెల్యేను కోరగా ఆయన వెంటనే స్పందించి చరవాణిలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు గతంలోని రిక్వైర్మెంట్ తీసుకున్నారని దీనిపై తక్షణమే స్పందించాలని కోరడంతో జిల్లా కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు సాధ్యమైనంత తొందరలో ఏర్పాటు చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా వైరస్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మల్లారెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి స్నత్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అంతేకాకుండా గ్రామానికి చెందిన గంగయ్య, మల్లేశం కు చెందిన గొర్రెలు మృతి చెందిన సంఘటనపై ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తమను ఆదుకోవాలని భాదిత కుటుంబాలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయగా, ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు, ఆయన వెంబడి నూక పల్లి, రామన్నపేట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## ఏ సీ పి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు

గంగాధర,ప్రభాత వార్త :



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆదివారం గంగాధర మండలం లోని బూర్గుపెల్లి,మధురనగర్ చౌరస్తా లో కరీంనగర్ రూరల్ ఎ సీ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కావత్ ను నిర్వహించరు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ఎన్నికల్లో ఓటర్లలు ఎన్నికల నియమాలు పాటించాలని ఎవరైనా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నలుగురు కంటే ఎక్కువ మంది ఉండరాదని శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకోవాలని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే ఓటర్లు నియమాలు పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిపి విజయ్ కుమార్, చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్, ఎస్సై వంశీకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## అజర్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో యువత భారీగా ఎదురుచూస్తున్న అజర్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక కాలేజ్ గ్రౌండ్లో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతను సరైన దారి పట్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం యువతను దారితప్పించే గంజాయి మరియు మత్తుపదార్థాల వినియోగం పై అవగాహన కల్పించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మత్తు వ్యసనాలపై ఆందోళన వ్యక్తం చేశారు. క్రికెట్ ద్వారా ఒక గ్రామం, ఒక పట్టణం, ఒక జిల్లాలో మార్పు మొదలవుతుందని, క్రీడలతో యువత మానసికంగా బలపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత అక్బరుద్దీన్, కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎంఎ భారీ, సామాజిక కార్యకర్త రియాజుద్దీన్ స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ టెస్టులో కోరుట్ల పట్టణ విద్యార్థుల ప్రతిభ..

కోరుట్ల ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణం ఐలాపూర్ రోడ్డు లో గల సీఎంఎస్ గార్డెన్ లో ఆదివారం సాయంత్రం మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల అకాడమీ నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్టులో కోరుట్ల పట్టణంలో 60 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తైక్వాండో కలర్ బెల్ట్ లు, సర్టిఫికెట్లు సాధించారు. ఈ ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ , జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి సంతోష్ కుమార్ వ్యవహరించారు. జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా గంగారావు మాస్టర్ విచ్చేసి స్టూడెంట్స్ కి తన చేతుల మీదుగా తైక్వాండో కలర్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం చేసిన వారు మాట్లాడుతూ పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు తైక్వాండో మార్షల్ ఆర్ట్సు నేర్చుకొని, జీవితంలో ఆరోగ్యంగా ఉంటూ ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాక్షించారు. అనంతరం మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, తైక్వాండో నేషనల్ కోచ్ నావనంది రమేష్ మాట్లాడుతూ కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లో తైక్వాండో మార్షల్ ఆర్ట్సు ప్రతి దినం అభివృద్ధి బాటలో సాగుతుందని ప్రతి సంవత్సరం కోరుట్ల , మెట్పల్లి పట్టణాలనుండి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో తమ అకాడమీ ప్లేయర్స్ పాల్గొంటూ అత్యంత ప్రతిభ కనబరుస్తూ బంగారు, వెండి పథకాలు, ప్రశంసా పత్రాలు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ తైక్వాండో ప్లేయర్ రాహుల్, జశ్వంత్, అమిత్య, ప్లేయర్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల ఖర్చుపై అవగాహన సమావేశం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచులకు వార్డు మెంబర్లకు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం రోజున స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర్ ఎన్నికల నియమావళి, ఎన్నికల ఖర్చుల కు సంబంధించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంక్షి ప్తంగా తెలియజేసి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో ,ఎంఆర్ఓ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ,సబ్ ఇన్స్పెక్టర్ ఎంపీ ఓ పాల్గొన్నారు.

## గోవులను జాతీయ ప్రాణిగా గుర్తించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లాఆధ్వర్యంలోజగిత్యాల విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర గోరక్ష సంపర్క ప్రముఖ ఊట్కూరి రాధాకృష్ణ మాట్లాడుతూ గోవులను జాతీయ ప్రాణిగా గుర్తించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధ లను తక్షణమే మూసివేయాలని మన రాష్ట్రంలో జిల్లా స్థాయి దేవాదాయ శాఖ పరిధిలో గోశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 1977 గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సమావేశంలో మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్ జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న జిల్లా కోశాధికారి మామిడాల రాములు జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ నగర సామాజిక సమరసత ప్రముక్ ఎదురు గట్ల పరంధాం తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు
## పోలీస్ స్టేషన్ ఎదుట రేగ ధర్నా

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 7:

మణుగూరు లో బీఆర్ఎస్ ప్రచార ఆటోపై కాంగ్రెస్ గుండాలు భౌతిక దాడులు పాల్పడ్డారంటూ వారిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పోలీస్ స్టేషన్ ఎదుట పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం ధర్నా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడు తూ దాడులకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తొలుత మణుగూరు ప్రధాన రహదారి పై బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైఠా యించి ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఎన్నికల సందడి

**మొదటి రెండవ విడతల సర్పంచ్**

**వార్డు సభ్యుల ఖరారు**

**రెండు విడతలు కలిపి 14 జి పీలు**

**660 వార్డులు ఏకగ్రీవం**

**మొదటి రెండు విడతలు కలిపి**

**252 జిపిలు 1787 వార్డులలో**

**ఎన్నికలు**

**అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు**

**హోరాహోరీ ప్రచార హోరులో**

**అభ్యర్థులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహిస్తూ ఉండగా మొదటి ,రెండవ విడత నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ లు పూర్తి కావడం, సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో గ్రామాలలో హోరాహోరి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండగా మొదటి దపాలు కోరుట్ల నియోజకవర్గం లోని ఐదు మండలాలు వేములవాడ నియోజకవర్గం లోని రెండు మండలాలు మొత్తం ఏడు మండలాల్లో ఎన్నికల నిర్వహిస్తున్నారు,అలాగే రెండవ దఫాలో జగిత్యాల నియోజకవర్గం లో ఐదు మండలాలు చొప్పదండి నియోజకవర్గం లో రెండు మండలాలు మొత్తం ఏడు మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించడం ఎన్నికల అధికారులు నామినేషన్లను పరిశీలించడం ఉపసంహరించడంతోపాటు అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు దీంతో అభ్యర్థులు గ్రామాలలో హోరాహోరీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కాగా మొదటి విడతలో 122 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా నాలుగు గ్రామపంచాయతీలో ఏకగ్రీవం అయ్యాయి దీంతో 118 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అలాగే 11 72 వార్డులకు 349 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి మిగతా 823 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అలాగే రెండో విడతలో 144 గ్రామపంచాయతీలకు గాను 10 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి మిగతా 134 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అలాగే 1276 వార్డులకు గాను ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాకపోవడంతో 1275 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు అందులో 321 వార్డులు ఏకగ్రీవం కాగా 964 వార్డులలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాగా మొత్తం మొదటి రెండు విడతలు కలిపి 252 గ్రామపంచాయతీలకు అలాగే 1787 వార్డులకు ఎన్నికల నిర్వాహముకు ఎన్నికల అధికారులు సిద్ధమై అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. దీంతో అభ్యర్థులు గ్రామాలలో ప్రచార హోరుని నీ మాగ్నమై ప్రతి ఇల్లు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించడం కాకుండా కుల సంఘాల నాయకులతో సంప్రదింపులు చేస్తూ నన్ను గెలిపిస్తే కుల సంఘ భవనాలు కట్టిస్తానని గ్రామాలలో స్మశానవాటికలు దేవాలయాలు స్కూళ్ళు తో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తానంటూ హామీలు ఇవ్వడంతో పాటు బాండ్ పేపర్లు రాసిస్తున్నారు. అంతేకాకుండా కొందరు సర్పంచి అభ్యర్థులు తోపాటు వార్డు సభ్యులకు పది నుండి 30 లక్షల లోపు రూపాయలు డిపాజిట్ చేస్తున్నాను.. నన్ను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ఈ డబ్బులు ఖర్చు పెడతానంటూ హామీలు ఇస్తూ బాండ్ పేపర్లు రాసిస్తున్నారు. కొందరు అభ్యర్థులు మాత్రం దావతులు మొదలుపెట్టి హామీలు తీసుకుంటున్నారు. కొందరు అభ్యర్థులు మాత్రం కుల సంఘాల పెద్దలను మచ్చిక చేసుకుని వారితోనే వారి కులస్తుల ఇల్లు తిరుగుతూ మాకే మద్దతు ఇవ్వాలని హామీలు తీసుకుంటున్నారు. కొందరు అభ్యర్థులు ఒకరి కంటే ఒకరు వ్యూహాలు పన్నుతూ ఎవరు ఎవరికి చెబితే వింటారు వారితో చెప్పించడం తోపాటు మాకు మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపిస్తే మీకు ఎలాంటి అవసరం వచ్చిన పని ఉన్న నా సొంత ఖర్చులతోనే పనిచేస్తానని హామీలు ఇస్తున్నారు. మొదటిదప నిర్వహించే ఎన్నికలలో నాలుగు రోజులు సమయమే ఉండడం చేత అభ్యర్థులు ఉదయము మధ్యాహ్నము రాత్రి ఇల్లు ఇల్లు తిరుగుతూ నాకేం మద్దతు ఇస్తూ ఓటు వేయాలని చేతిలో చేయి వేసి ప్రమాణాలు చేయించుకుంటున్నారు. ఒక్కొక్క గ్రామంలో సర్పంచ్ స్థానానికి ఐదు నుండి 12 మంది పోటీ చేయగా వార్డులలో మూడు నుండి ఆరుగురు అభ్యర్థులు పోటీ చేస్తూ ఎవరికి తోచిన విధంగా వారు హామీలు ఇస్తూ ఓటర్లను మచ్చిక చేసుకుంటూ ప్రచారాలలో దూసుకుపోతున్నారు.

## కరటతో ఆత్మ రక్షణ కాగ్రాతా పెంపొందుతాయి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరటతో ఆత్మ రక్షణ ఏకాగ్రతఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో పవన్ కరాటే అకాడమీ ఆద్వర్యం లో 2 వ రాష్ట్ర స్తాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కరాటే మాస్టర్ రచ్చ శ్రీనివాస్ కి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించగా వారిని సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే శిక్షణ తో ఆత్మ రక్షణ ఏకాగ్రత కలుగుతాయి.హర్యానా స్పోర్ట్స్ పాలసీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు గౌరవ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి,కరాటే రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి దృష్టికి కరాటే సమస్యలు ,చదువులో,ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు తదితర అంశాలపై వారి సహకారం తో పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని పాల్గొనడం చాలా ముఖ్యం అని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి, ఎ డి వి రాజిరెడ్డి, కుసరి అనిల్ కోటేశ్వర రావు వంశీ బాబు, కరాటే మాస్టర్ లు లింగన్న శ్రీనివాస్ అరుముల్ల పవన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధి నిరంతరం కృషి

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ శ్రీ హనుమాన్ మున్నూరు కాపు సేవా సంఘం నూతన భవనాన్నీ (బీరయ్య గుడి హనుమాన్ వాడ) ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా పట్టణం నలు వైపుల మార్కెట్ లు అభివృద్ధి చేయటం జరిగింది రైతులకు చాలా ఉపయోగంగా మారింది అని అన్నారు పట్టణంలో ప్రతి వార్డులో సి సీ రోడ్డు,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చాను అని,తనకు పోచమ్మ వాడ హనుమాన్ వాడ ప్రజలు మెజారిటీ అందించారని అన్నారు.లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి నియోజకవర్గం లో అన్ని కుల సంఘాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది...పట్టణములో 9 మంది మున్నూరు కాపు సభ్యులకు కౌన్సిలర్ అవకాశం ఇచ్చి గెలిపించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్,కూతురు పద్మ(శేఖర్) కూసారి అనిల్,కూతురు రాజేష్ సంఘం అధ్యక్షులు సుధాకర్,ప్రధాన కార్యదర్శి బూసి వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులు జున్ను సంతోష్,శేఖర్,కోశాధికారి తిరందాస్ లింగారెడ్డి,మధుకర్, మాజీ అధ్యక్షులు తిరందాస్ శంకర్,బూసి శంకర్, జిలకర నారాయణ, లింగారెడ్డిశ్రీనివాస్, బుసి విజయ్,మణి,కూతురు నరేందర్,అయ్యేరి రాజాం, జున్ను రమేష్, నాగరాజు,వాసు,పురెళ్ల గోపాల్,పాలకుర్తి ప్రభాకర్, శ్రీను,రాజు, మధు,ఏనుగుల కిషన్, రాజు, నలువాలా గంగారెడ్డి, చిగురు మనోజ్, సుతారి సత్తమ్మ, మున్నూరుకాపు సంఘం కార్యవర్గసభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ శంకర్

నల్గొండ రూరల్ డిసెంబర్ 07, ప్రభాతవార్త:



ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదివారం నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామపంచాయతీలో ఎన్నికల నియమావళిపై ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, యువతకు, అవగాహన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, ఓటర్లను ప్రలోభాలకు, ఇబ్బందులకు గురి చేసిన 100 కు డయల్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, సోషల్ మీడియాలో ప్రేరేపిత పోస్టులు వ్యక్తిగత పోస్టులు కించపరిచే విధంగా పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామస్తులు శాంతియుతంగా ప్రచారం నిర్వహించుకొవాలని, మద్యం, ధన ప్రభావంతో ఓటర్లను ప్రలోభాలకు గురుచేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మొగిలి సతీష్, రామ్ రెడ్డి, గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు, పోటీ అభ్యర్థులు, గ్రామస్తులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమ్మాయిలు ఆత్మరక్షణ కొరకు దేహదారుఢ్యం కలిగి ఉండాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07

నేటి సమాజంలో ఆత్మ రక్షణ కొరకు ప్రతి ఒక్క విద్యార్థిని, యువతి, మహిళా అందరూ కూడా దేహదారుఢ్యం, అదే విధంగా కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకొని ఉండాలి అని రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ షి టీం బ్రాండ్ అవేర్నెస్ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా అధ్యక్షురాలు కరాటే బ్లాక్ బెల్ట్ 7 లక్ష్మీ సామ్రాజ్యం రవి మాస్టర్ దంపతులు అన్నారు. శనివారం నార్కెట్పల్లిలోని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యాలయాన్ని డా.లింగం గౌడ్ ఇంటికి వచ్చి సందర్శించారు. లింగన్ గౌడ్ సేవారంగంలో ఇప్పటివరకు పొందిన బహుమతుల ప్రదర్శనను ఫోటో ఎగ్జిబిషన్లో పరిశీలించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 370 అవార్డులు తీసుకొని, 810 మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించిన లింగం గౌడ్ సేవలు స్థానికులు తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత మచిలీపట్నం (బందర్) నర్రా నారాయణ, నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఈసీ మెంబర్ బండారు రాజ్యలక్ష్మీ రాంబాబు, నడింపల్లి రమేష్, పోతుగంటి సరోజ, ఒర్సు దేవేంద్ర, ఇసం శ్రావణి, బొబ్బిళ్ళ నవ్య, లక్ష్మణ్, సంతోషి, రాజు పాల్గొన్నారు.



## శ్యామల గోపాలన్ జయంతి

పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

పాల్వంచ మండలం సీతానగర్ కాలనీలో ఆదివారం డాక్టర్ శ్యామల గోపాలన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శ్యామల గోపాలన్ ఫౌండేషన్ {చెర్మన్ ఎన్. సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామల గోపాలన్ విగ్రహ ఆవిష్కరణ చేసి కేక్ కట్టింగ్ కార్యక్రమం జరిగింది. ఆమె చేసిన సేవ కార్యక్రమాల గురించి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పాల్గొన్నారు.

## చీకట్ల లచ్చయ్యను అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన శ్రీ హనుమాన్ భజన మండలి భక్తుడు చీకట్ల లచ్చయ్యను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు ఈ మేరకు కరీంనగర్ నగరంలోని త్రిశక్తి దేవాలయంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు గురు స్వాములు పరమేశ్వర స్వామి ఆహ్వానం మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ గాయకులు చీకట్ల లచ్చయ్య వెళ్లి అయోధ్య రామ మందిరం అనే పాటను అద్భుతంగా పాడి వచ్చిన భక్తులను ఆనంద పరవశంలో తేలి ఆడించారు భక్తులందరూ పాటతో భక్తిలో నిమగ్నమై ఆనంద ఉత్సవాలను పొందారు ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ పాటకు ఆకర్షితులై ఆయనను ప్రత్యేకంగా అభినందించారు మరిన్ని భక్తి పాటలను ఆలపించి భక్తులలో హిందూ ధర్మాన్ని దేవుళ్లపై నమ్మకాన్ని పెంచాలని సూచించి సన్మానించారు ఈ సందర్భంగా తాను హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

## దేశ ఖ్యాతిని చాటి చెప్పిన మహోన్నత గాన గాంధర్వుడు ఘంటసాల

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వా ల



**పాల్వంచ రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన మహోన్నత గాన గాంధరుడు ఘంటసాల అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అపరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా కాసిం మెగా ఈవెంట్స్ వెంకటేశ్వర కళానాట్యమండలి, పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం ఘంటసాల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్వాల జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌరాణిక,సాంఘిక,జానపద గీతాలు ఆలపించి ఘంటసాల ప్రాచుర్యం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఏడిఈ వై వెంకటేశ్వరరావు, షేక్ కాసిం, షేక్ బాషా, సైదులు, రసూల్, మోలా తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలు...

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

నిన్న రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో కొత్తగూడెం రైటర్ బస్తి గొల్లగూడెం పక్కనున్న రైల్వే ట్రాక్ పై యూసుఫ్ వయసు 35 సంవత్సరాలు మద్యం మత్తులో రైల్వే ట్రాక్ దాటు తుండగా అటుగా వస్తున్న గూడ్స్ రైలు కింద పడి కుడికాలు విరిగి పోయింది రైల్వే పోలీస్ 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈ ఎం టి స్రవంతి పైలట్ తరుణ్ ప్రసాద్ శతగాత్రుని ఆంబులెన్స్ లో ఎక్కించుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని పరిస్థితి విషమంగా ఉండడంతో కొత్తగూడెం వైద్య సిబ్బంది క్షతగాత్రుని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

# మెట్‌పల్లి వార్త

## శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వాడకట్టు అధ్యక్షునిగా శివకుమార్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వాడకట్టు సంఘ అధ్యక్షునిగా చిల మంతుల శివకుమార్ ని ఆదివారం ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘ సభ్యుల నిర్ణయం ప్రకారం సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం శివకుమార్ వాడకట్టు కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా గుండ శివకుమార్, కోశాధికారిగా తాటిపాముల రాజేష్ నియమించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు బండారి సదాశివకుమార్, తాటిపాముల నాగలక్ష్మిపతి, చిట్టిమెల్లి శ్రీనివాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు.

సిఐ అనిల్ కుమార్.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 11న గురువారం జరిగే పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని జగ్గసాగర్, వెల్లుల్ల గ్రామాల్లో సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకాలు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఎస్ ఐ లు కిరణ్ కుమార్, అనిల్,రాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గండి లచ్చపేట గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా..

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట పంచాయతీ ఎన్నికల్లో గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.ఎన్నికైన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్నలు గజమాల,పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జంగిటి అంజయ్య మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవిని కట్టబెట్టిన గ్రామ ప్రజలకు,పెద్దలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి,సేవ చేస్తానని అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గండి లచ్చపేట గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపి,గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని సెస్ చైర్మన్



చిక్కాల రామారావు తెలిపారు.గండి లచ్చ పేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సర్పంచ్ జంగటి అంజయ్య ,ఉప సర్పంచ్ పుట్ట భాను,బల్లెపు ప్రశాంత్, పుట్ట దేవరాజు,బామ్మ గారి వజ్రమ్మ,కుక్కల ఉమా,చదల సుమన్,బిపేట రేణుక,ఆనరాశి జలంధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడిగల రాజు,మాట్ల మధు,వలకొండ వేణు గోపాల్ రావు, పొన్నం శంకర్,దేవుని రమేష్,రామ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..





## తంగళ్ళపల్లి లో పోలింగ్ ముందే కలకలం

**గుర్తుల మార్పుపై ప్రజల్లో ఆందోళన.**

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి సర్పంచ్ ఎన్నికల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది.అభ్యర్థుల గుర్తుల మార్పుతో రాజకీయ వేడి పెరిగింది.ఓట్లు నిర్ణయించే గుర్తులే మారడంతో తంగళ్ళపల్లిలో పోలింగ్ ముందే కలకలానికి దారి తీసింది.సర్పంచ్ రేస్‌లో ఉన్న అభ్యర్థుల గుర్తులను అధికారులు మార్చారు. గ్రామానికి చెందిన ఇటిక్యాల మహేందర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.ఈయనకు ముందుగా కత్తెర గుర్తు కేటాయించి తర్వాత మళ్లీ ఉంగరం గుర్తును అధికారులు కేటాయించారు. కత్తెర గుర్తు అని సోషల్ మీడియా ద్వారా అభ్యర్థి ప్రచారం కూడా చేసుకోవడం జరిగింది.కానీ ఏం జరిగిందో ఏమో అధికారులు మళ్లీ ఉంగరం గుర్తు కేటాయించగా అభ్యర్థి అయోమయంలో పడ్డాడు.ఎన్నికల నిబంధనలలో కీలక మార్పు తో తంగళ్ళపల్లి లో గుర్తుల మార్పు పై ప్రజల్లో తీవ్ర చర్చ నడుస్తుంది. అభ్యర్థుల అనుచరుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.ఈ గుర్తులు మార్పు పరిణామం పై ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

## ప్రశాంతంగా ఎన్నికల పండుగను జరుపుకోవాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ప్రజలను కోరారు.మండలములోని పొత్తూరు గ్రామంలో గ్రామస్తులతో కలిసి ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల14న ఓట్ల పండుగ ఉందని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రజలందరూ అప్రమత్తతో తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని, ఎవరైనా అసాంఘిక శక్తులు బెదిరించిన, ప్రలోభాలకు గురిచేసిన, వారిపై



చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎవరు కూడా హద్దులు దాటి ఎన్నిక నియమాలని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి 10 లక్షల విరాళం

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్వయంభు లక్షీ ్మ నరసింహస్వామి ఆలయానికి 10 లక్షల విరాళం అందజేయడానికి ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, కృష్ణా రెడ్డి,విజయేందర్ రెడ్డి సోదరులు కామినేని శ్రీనివాస్,శ్రీధర్ సోదరులు ముందుకు వచ్చారు.ఈ మేరకు లక్షీ ్మ నరసింహ స్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించడానికి రథం,రథం పెట్టడానికి షెడ్ నిర్మాణం,ప్రాణ ప్రతిష్ట కు 10 లక్షల రూపాయలు అవసరం అవుతుంది విరాళాలు ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలని దేవస్థాన ప్రతిష్టాపకులు శ్రీమాన్ శ్రీ నమిలి కొండ రమణాచారి పిలిపివ్వగా ఎగు మామిడి సోదరులు,కామినేని సోదరులు ముందుకు వచ్చి ఖర్చులు అందజేస్తామని ప్రకటించారు.లక్షీ ్మనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి ముందుకు వచ్చిన విరాళం దంపతులను శ్రీమాన్ శ్రీ నమిలి కొండ రమణాచారి,దేవస్థాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,( గామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుస్తానన్న భయంతోనే గుర్తుల మార్పు

**అర్ధరాత్రి హైడ్రామా.. అధికార పార్టీ అండతోనే గుర్తుల మార్పు.**



**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంకార రవీందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గెలుస్తానన్న భయంతోనే గుర్తులు మార్పు చేశారని ఆరోపించారు.అర్ధరాత్రి హైడ్రామాడి అధికారులను బలిపశులు చేశారని విమర్శించారు.ఒక్కసారి కేటాయించిన గుర్తులను ఎలా మారుస్తారో చెప్పాలి అని డిమాండ్ చేశారు.అధికార పార్టీ అండదండలతోనే గుర్తుల మార్పు చేశారంట తీవ్రంగా మండిపడ్డారు.నా సంతకం లేకుండా నాకు కేటాయించిన గుర్తును ఎలా మారుస్తారో చెప్పాలి అని సూటిగా ప్రశ్నించారు.నా గుర్తు తాత్కాలికంగ సంతోష పడుతారు కావచ్చు,రాబోయే రోజుల్లో బాధ పడక తప్పదు అని అన్నారు.మేం గెలుస్తున్నామని తెలిసి అధికార పార్టీ నాయకులు దొంగనాటకలకు తెర లేపారు అని తెలిపారు.రవి అంటే నే ఊరు అభివృద్ధి అని పేరు ఉందని అన్నారు.ప్రజలు గమనించాలి ఇన్నేండ్లలో ఎవ్వరికి అన్యాయం చేయలేను అని అన్నారు.ప్రజలందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి,అభ్యర్థుల గుణగణాలు తెలుసుకొని ఓటు వేయండి అని అన్నారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మండల బిఆర్ఎస్ నాయకులు పడిగల రాజు,ఏగుమామిడి వెంకటరమణారెడ్డి,కందుకూరి రామ గౌడ్,బండి జగన్,జంగపల్లి శేఖర్,నవీన్ రెడ్డి,హమీద్,రమేష్ గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు..

## అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ మేరకు ఏకగ్రీవమైన బాలమల్లుపల్లె గ్రామ సర్పంచ్,ఇంద్రనగర్,భరత్ నగర్,నేరెళ్ల, చిన్నలింగాపూర్ గ్రామాల వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కేక మహేందర్ రెడ్డి పూలమాల వేసి, సత్కరించారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి,ప్రజల సంక్షేమానికి తనవంతు తోడ్పాటు అందిస్తానని అన్నారు.10,11 ప్యాకేజిలను పూర్తి చేయించె బాధ్యత తీసుకొని రైతులకు అండగా ఉంటా అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను,నాయకులను కోరారు.ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా పాలనా అందిస్తున్న ఘనత సీఎం రేవంత్



నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు.బీసీ లకు ఇచ్చిన మాట ప్రకారం 42!! రిజర్వేషన్లు ఇవ్వడానికి కృషి చేసాం అని అన్నారు.అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి ఆమోదం కోసం పార్లమెంట్ కు పంపాం అని అన్నారు.బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు బీసీలకు అన్యాయం జరుగుతుంటే ప్రశ్నించలేక పోయాయి అని అన్నారు.పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్ లు కల్పించి కాంగ్రెస్ పార్టీ సహసోపేతమైన నిర్ణయం తీసుకుంది అని అన్నారు.నేరెళ్ల ఘటనలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వాళ్ళ చిత్రహింసలకు గురి చేసిన పాపం బీఆర్ఎస్ ప్రభుత్వనిది అని అన్నారు.ఇసుక దందా,భూ దందాలను చేసి గులాబీ నేతలు కోట్లు కోళ్లగొట్టరూ అని అన్నారు.రంగనాయక సాగర్ నీళ్లతో సిద్ధిపేట సస్యాసమాలమైతే సిరిసిల్ల కు సాగునీరు రాలేదు అని అన్నారు.స్కీమ్లు పెట్టి స్కామ్ లు చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ లది అని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి అని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్,మండల కాంగ్రెస్ నాయి ౕకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**– స్వామివారిని దర్శించుకున్న 30వేల మంది భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం భీమన్న క్షేత్రంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. దాదాపు 30వేల మందిపై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రెండవ రోజుకు చేరిన మహాభారత సవాహినిక ప్రవచన జ్ఞాన యజ్ఞం

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**





జగిత్యాల పట్టణంలో రెడ్డి కన్వెన్షన్ హాల్ లో విశ్వ కళ్యాణర్థం జరుగుతున్న ప్రవచన కార్యక్రమం శృంగేరి శారద పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, సనాతన ధర్మ సవ్యసాచి, పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారిచే రెండవ రోజు ఆదివారం అత్యంత వైభవంగా సాగింది. మహాభారతంలోని పాత్రలు వివరిస్తూ వేద వ్యాసుడు రాసిన స్క్రిప్ట్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్, ఏ డైరెక్టర్ కూడా చేయలేదని, నిజజీవితంలోని సంఘటనలే మహాభారత కథ అని, మహాభారతంలోని ప్రతి భూమిక మానవ జీవితానికి వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవాన్ స్మరణ, ఆధ్యాత్మిక ద్వారానే శాంతి మానసిక ప్రశాంతత కలుగుతుంది అన్నారు ఎమ్మెల్యే. నియోజకవర్గం లో అన్ని ఆలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయటం జరిగింది అన్నారు. బ్రాహ్మణ వాడ లో రామాలయం వద్ద ధ్యాన మందిరం నిర్మాణానికి 10 లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలి అని అన్నారు. హిందువుగా జన్మించినందుకు గర్విస్తూ మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే విషయం లో తన వంతు బాధ్యత గా కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే. ప్రతి హిందువు హిందూ ధర్మాన్ని పాటించాలని హిందూ ధర్మ పరిరక్షణకు పోనుకోవాలని, శాస్త్రి గారు పిలుపునిచ్చారు. ఈనాటి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, ముఖ్యఅతిథిగా పాల్గొని శాస్త్రి గారిచే ప్రసాదం అందుకున్నారు, ప్రముఖ వైద్యులు భీమనాతిని శంకర్, కాల్వ వెంకట్రాజి రెడ్డి, ఈనాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్, మారకైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ముసిపట్ల దేవేందర్, డా.శంకర్, టివి సూర్యం, కుసరి అనిల్, కోటేశ్వర రావు, వంశీ బాబు, గంగాధర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానంతరం మహా అన్నప్రసాద వితరణ జరిగింది, 75 మంది సత్యసాయి సేవాసమితి జగిత్యాల సభ్యులు, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో చేయూత

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



కొండగట్టులో అగ్నిప్రమాదంలో దాదాపు 20 చిరువ్యాపారులు చేసుకొనే షాపులు పూర్తిగా కాలిపోయి, కుటుంబాలు అన్ని రోడ్డు మీదకి వచ్చాయి. ఇతర స్థానిక కుటుంబీకులు సామ శ్రీనాథ్ గారి కుటుంబ సభ్యులు మరియు మహేష్ గారు మన సత్యసాయి సంస్థ ని సంప్రదించి , వీలైన సహాయం చేయమని కోరడం జరిగింది. స్వామి దయతో సంస్థ ద్వారా తక్షణ సహాయంగా వారికి 25 బియ్యం , 10 రవ్వ , పప్పులు , ఇతర వంట సరకులు మరియు అందరికీ దొడ్డు బ్లాంకెట్స్, కొంత క్యాష్ (అన్నీ కలిపి దాదాపు 20,000 విలువ) వారికి అందించారు సర్వస్వము కోల్పోయిన 7 కుటుంబాలకు 25,000 విలువ గల ఐరన్ రాక్స్ , బోళ్ళ స్టాండ్స్ , గళ్ళ పెట్టెలు వారి షాప్స్ పునరుద్ధరించుకోవడానికి వారి ఉపాధి నిమిత్తం భక్తులందరి సహకారంతో అందించడం జరిగింది. స్వామివారు వారి కుటుంబాలకు త్వరగా సాంత్వన కలిగించాలని , మళ్ళీ వారి కుటుంబాలు సాధారణ స్థాయికి రావాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ , గుండ రాజశేఖర్ , వూటూరి భాస్కర్ , సామ సునీల్ , తాటిపర్తి దశరథ రెడ్డి , ఉత్తూరి గంగాధర్ , అమిరిశెట్టి ప్రభు , బొడ్ల లక్ష్మణ్ మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సమావేశం


### టీపిసీప రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సమావేశం తెలంగాణ పెన్షన ర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా టి. పి. సీ. ఏ. కార్యాలయంలో అయన విలేకరుల తో మాట్లాడుతూ హైదరాబాద్ లోని సుందరయ్య కళా భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశం లో పెన్షనరీ బెనిఫిట్స్, పీ ఆర్ సీ, డి. ఏ. బకాయిలు తదితర పెండింగ్ సమస్యలపై 33 జిల్లా ల తమ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాల్తో చర్చలు జరిపి కార్యాచరణ నిర్ణయం చేస్తారన్నారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సీ. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు, ఎం. డి. యా కూబ్, దిండిగాల విఠల్, కట్ట గంగాధర్,, అరిగెల విజయలక్ష్మి ్మ, బొబ్బటి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఆర్.ఎం.పి !! పి.ఎం.పి అధ్యక్షునిగా కుసుమ శంకర్

**బీర్ పూర్ ప్రభాత వార్త.**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని భాగ్యరాజా ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా: కుసుమ శంకర్( పెగడపల్లి) ప్రధాన కార్యదర్శిగా: కంది చంద్రశేఖర రావు( బీర్పూర్) కోశాధికారిగా: గూడ లక్ష్మీ ్మనారాయణ (గొల్లపల్లి) గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జోనల్ అధ్యక్షులు దొం తుల మనోహర్, రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, జోనల్ ప్రధాన కార్యదర్శి చెన్నమాధవుని నరసింహారాజు జోనల్ కోశాధికారి కాసం రవీందర్ రెడ్డి జోనల్ గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి రాజమల్లు జోనల్ ఎథిక్స్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగినాయి. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి గారు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారు మరియు సంపత్, రవీందర్ రెడ్డి గారు జిల్లాలోని 18 మండలాలు, మూడు పట్టణ కమిటీ, మూడు డివిజన్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కుసుమ శంకర్ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తనపై ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించిన అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తుజిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు

## తదియ పర్వదినం పురస్కరించుకొని సూర్య దేవుడికి ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**

ఆదివారం భానువాసరే మార్గశిర, మాసం, శుక్ల పక్షం తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు సూర్య భగవానుని విశిష్టఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన ఆదివారం రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తెలిపారు తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి స్వాతి, ఎలిమిళ్ల సత్యనారాయణ, నాగేశ్వర్, ప్రవీణ్, గుండ శ్రీనివాస్, రాగిళ్ల మురళిలక్ష్మి ్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సన్రై తైక్వాండో అకాడమీ వారి ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**

జగిత్యాల పట్టణ కేంద్రంలో సన్రై తైక్వాండో అకాడమీ వారి ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ని నిర్వహించడం జరిగింది. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కి జిల్లా కేంద్రంలోని దాదాపు 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చూపించి వివిధ రకాలైన కలర్ బెల్ట్ లను సాధించారు. ఈ సందర్భంగా బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి శ్రీ గందె సంతోష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గంగారం గారు , కోచ్ లు రాహుల్ , మణిదీప్ హైమావతి మొదలైన వారు పాల్గొన్నరని జగిత్యాల జిల్లా కోచ్ సంతోష్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.



## సైన్స్ ఫెయిర్ లో సింగరేణి పాఠశాలకు ద్వితీయ బహుమతి

**భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ ర్యూన్సీ రాణి తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వి గోపి ఆధ్వర్యంలో తయారుచేసిన పరికరాలకు ఏడో తరగతి చెందిన పూజ్యలక్ష్మి , రక్షి తలకు ద్వితీయ బహుమతి సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు.

## సాయి ఈశ్వర చారి మృతి పట్ల కొవ్వొత్తులతో సంతాపం

**భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సెంటర్లో శనివారం రాత్రి స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలనే ఆకాంక్షతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ల కోసం, బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకున్న నేపథ్యంలో స్వర్ణకార సంఘం సభ్యులు, కుల సంఘ పెద్దలు ర్యాలీలో పాల్గొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం సాయి ఈశ్వర చారి గారికి ఘన నివాళులు అర్పించారు.స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందం మాట్లాడుతూ!"తెలంగాణలో ఏ ఉద్యమం జరిగినా కూడా మా స్వర్ణకార బిడ్డలే ముందుండి బలిదానాలు చేస్తున్నారు. ఇకపై ఎవ్వరూ ఇలాంటి ఆత్మబలిదానాలు చేయకూడదు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారి, ప్రస్తుత బీసీ ఉద్యమంలో సాయిశ్వరాచారి చేసిన బలిదానాలను ప్రభుత్వం గుర్తించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లుతెరిచి బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రిజర్వేషన్లు తక్షణం కల్పించాలి" అని డిమాండ్ చేశారు.సాయిశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయలకు తగ్గకుండా ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం" అని తెలిపారు. ఎంతమంది బీసీ పిల్లలు బలిదానాలు చేస్తే రిజర్వేషన్లు ఇస్తారు? అగ్రకుల పార్టీలు, అగ్రకుల నాయకులు ఏ ఒక్కరు కూడా ఇలాంటి ఉద్యమాల్లో ప్రాణత్యాగాలు చేయలేదు. కానీ బీసీలే బలి అవుతున్నారు. మా హక్కులను అడ్డుకుంటే దీనికి అగ్రకుల పార్టీలు తప్పకుండా మూల్యం చెల్లించాల్సి వస్తుంది" అని తీవ్రంగా మండిపడ్డారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కోటి రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వ ఉద్యోగాన్ని తక్షణం ప్రకటించాలని సంఘం ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, కుల సంఘ పెద్దలు, స్వర్ణకార సంఘ నాయకులు కట్ట శంకరమూర్తి, రాజేష్, మోహన్, బిబి చారి, నవీన్ కుమార్, సురేష్, సాంబమూర్తి, రాజకుమార్, శివకుమార్, రమేష్ ,హరీష్ , తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## హామీలు నెరవేర్చకుంటే చెప్పులు మెడలో వేసుకొని రాజీనామా చేస్తా..

### నోటరీ ద్వారా ప్రజలకు 8 హామీలు..
### మూడేళ్లలో ప్రతి హామీ నెరవేరుస్తా..
### సోషల్ మీడియాలో చెక్కర్లు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

స్థానిక ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా తమను గెలిపిస్తే, మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన ఎనిమిది హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, ఇచ్చిన హామీలను మూడేళ్లలో నెరవేర్చకుంటే గ్రామంలోని కులానికి ఒక్క చెప్పుల ను మెడలో వేసుకుని సర్పంచ్ పదవికి రాజీనామా చేసి ఊరు నుండి వెళ్లిపోతానని సర్పంచ్ అభ్యర్థి రాజేశ్వరి గ్రామ ప్రజలకు నోటరీ పత్రం ద్వారా ఇచ్చిన హామీలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ,




చర్చనీయా అంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. మానకొండూరు మండలం చెంజర్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ మహిళకు రిజర్వేషన్ కావడంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు మహిళలు పోటీలో నిలబడ్డారు. నలుగురు సర్పంచ్ అభ్యర్థుల్లో ఒక్కరు గుమ్మడవెల్లి రాజేశ్వరి అనే యువతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సంకల్పంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలబడి, తమను గ్రామ ప్రజలు సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో పన్నెండు పడకల ఆసుపత్రిని నిర్మాణం, గ్రామంలోని 30 బోర్ పంపులను మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, ఓపెన్ జిమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని, అంతేకాకుండా గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు, మినీ ఫంక్షన్ హాల్, కూరగాయల మార్కెట్ ఏర్పాటు, గ్రామాన్ని పారిశుధ్య లోపాన్ని పరిష్కరిస్తానని ఇచ్చిన ప్రతి హామీని మూడేళ్లలో నెరవేర్చకుంటే గ్రామంలోని కులానికొక్క చెప్పు మెడలో వేసుకుని సర్పంచ్ కి రాజీనామా చేసి ఊరు నుండి వెళ్ళిపోతానని అభ్యర్థి నోటరీ పత్రం ద్వారా హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీల నోటరీ పత్రం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. గ్రామ ప్రజలు రాజేశ్వరి అభ్యర్థి ఇచ్చిన హామీలకు సర్పంచ్ గా గెలిపిస్తారో లేదో, ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

## ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణం గాంధీనగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ఒలంపియాడ్ లెవెల్ 1 ఫలితాలలో 194 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై లెవెల్ 2 పరీక్షకు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ఏజీఎం పద్మాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దొమ్మటి ప్రసాద్ మాట్లాడుతూ ఆప్టిట్యూడ్ విభాగంలో 11 మంది విద్యార్థులు ఇంగ్లీష్ విభాగంలో 37 మంది విద్యార్థులు, జనరల్ నాలెడ్జి మరియు సోషల్ విభాగంలో 53 మంది విద్యార్థులు, మ్యాథ్స్ విభాగంలో 71 మంది విద్యార్థులు, సైన్స్ విభాగంలో 22 మంది విద్యార్థులు కలిపి మొత్తంగా 194 మంది విద్యార్థులు లెవెల్ 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి లెవెల్ 2 పరీక్షకి అర్హత సాధించారని తెలిపారు.ఒలింపియాడ్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వర రావు, ప్రైమరీ కోఆర్డినేటర్ అలేఖ్య ,డీన్ స్వామి , ఒలింపియాడ్ ఇంచార్జ్ భాస్కర్, ప్రైమరీ ఇంచార్జ్ భవాని, ప్రైమరీ ఒలింపియాడ్ ఇన్చార్జి సుచిత్ర,అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుఎస్సై ఆర్ సాయికృష్ణ

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

ఈ నెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికలు విజయవంతం కావడం లో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై ఆర్ సాయికృష్ణ ఆదివారం విలేకరుల సమావేశం లో మండల ప్రజలను కోరారు. ఎస్సై మాట్లాడుతూ చిగురుమామిడి మండలం లో ఇప్పటి వరకు ఎన్నికల నిబంధనలు పాటించని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించి ఎనిమిది లిక్కర్ కేసులు నమోదు చేసి, 38మందిని బైండోవర్ చేసినట్లు వారు తెలిపారు. ఎన్నికల నిబంధనల్లో భాగంగా ర్యాలీలకు అనుమతి తప్పనిసరి, మైకు తో వాహనం తిప్పుటకు అనుమతి, కులాల పేరుతో నిర్బంధ సమావేశాలు నిర్వహించవద్దని, ఉచితాలు, గిఫ్ట్ లు, గుర్తులను పోలిన నిజమైన వస్తువులు ఇస్తే చర్యలు తప్పవన్నారు. మద్యం దొరికినా, డబ్బులు దొరికితే కేసులు తప్పవు. ప్రలోభాలకు గురి చేస్తే, అసత్యపు ప్రచారాలు చేసినా కేసులు తప్పవన్నారు. ఎన్నికలకు 44 గంటల ముందే ర్యాలీలు నిషేధమని, ప్రచారం కూడా 12వ తేదీ తో ముగుస్తుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా, ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగే విధంగా భద్రత బలగాలు ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు చిగురుమామిడి మండలం లోని 17గ్రామాల్లో ఉంటాయన్నారు. మండలం లో ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే నేరుగా పోలీస్ శాఖకు అందించాలని ఎస్సై సాయికృష్ణ కోరుతున్నారు.



## హన్మకొండ జిల్లా తుది జాబితా

**హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 7.**

హనుమకొండ జిల్లాలో మొదటి, రెండో విడత మండలాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించి అభ్యర్థిత్వాలు స్వీకరించినవి, తిరస్కరించినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవమైనవి, తుది పోటీ లో ఉన్న వివరాలివి. హనుమకొండ జిల్లాలో మొదటి విడత మండలాలు ( భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్) సర్పంచులు వార్డు స్థానాలు స్వీకరించిన నామినేషన్లు 496 1747తిరస్కరించిన నామినేషన్లు 4 13డుప్లికేట్ నామినేషన్లు 96 35చెల్లుబాటు అయ్యే నామినేషన్లు 396 1699ఉపసంహరించుకున్న నామినేషన్లు 127 207ఏకగ్రీవంగా ఎన్నికైనవి 5 153తుది పోటీలో ఉన్న అభ్యర్థులు 264 1339 4 గ్రామ పంచాయతీలలో మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైనవి. గ్రామ పంచాయతీ వీర్లగడ్డ తండా (మ) భీమదేవరపల్లి. గ్రామ పంచాయతీ గుంటూరుపల్లి (మ) ఎల్కతుర్తి. గ్రామ పంచాయతీ శాంతి నగర్ (మ) ఎల్కతుర్తి. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మ) కమలాపూర్భీమదేవరపల్లి మండలం లోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో కేవలం సర్పంచ్ పదవి మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికైంది.రెండో విడత మండలాల్లో ( ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల)సర్పంచులు, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లు, తిరస్కరించబడినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవంగా ఎన్నికైనవి, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు. సర్పంచులు వార్డు స్థానాలు1. అందిన నామినేషన్లు 524 18342. తిరస్కరించబడిన నామినేషన్లు 2 53. డుప్లికేట్ నామినేషన్లు 120 324. చెల్లుబాటు అయ్యే మొత్తం నామినేషన్లు 402 17975. ఉపసంహరించుకున్న నామినేషన్లు 148 2356. ఏకగ్రీవంగా ఎన్నికైనవి 6 1207. తుది పోటీలో ఉన్నవారు 248 1442మొత్తం 5 గ్రామపంచాయతీలలో అన్ని స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి.. గ్రామ పంచాయతీ కేశవనగర్ (మం) ధర్మసాగర్. గ్రామ పంచాయతీ నర్సింగరావుపల్లి (మం) ధర్మసాగర్. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మం) హసన్ పర్తి. గ్రామ పంచాయతీ బండ తండా (మం) వేలేరు. గ్రామ పంచాయతీ చింతల్ తండా (మం)వేలేరు.. గ్రామ పంచాయతీ అర్వపల్లి (మం) హసన్పర్తిలో మాత్రం కేవలం సర్పంచ్ పదవే ఏకగ్రీవమైంది.

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి...

### గుండ రాజిరెడ్డి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండ రాజిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 9 నుండి జనవరి 7 వరకు తమ సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేశామన్నారు. కాగా ఈ సందర్భంలో ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమస్యలైన ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్, సమ్మె కాలం జీవితం కూడా ఇస్తామని హామీ ఇచ్చిందని, మా సమస్యలను విభజిస్తూ క్యాబినెట్ సబ్ కమిటి ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రవేశ పెట్టబోతున్న ఫేస్ రికగ్నైజ్ సిస్టమ్ హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల విధుల పట్ల



నియమ, నిబంధనలు అమలు చేస్తుందో, తమ సమస్యల పరిష్కారంలో కూడా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆన్నారు. సమస్యలు పరిష్కారం చేయాలని అడిగితే అది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని, తమకు సంబంధం లేదని విద్యాశాఖ అంటుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖలో భాగమై ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అభివృద్ధికై సేవలు అందిస్తున్నాం అని అన్నారు. ఉద్యోగులకు కేవలం 19,500 రూపాయలు మాత్రమే పొందుతున్నామని, అన్ని అర్హతలతో 18 సంవత్సరాలుగా పని చేస్తున్న వేతనం చాలా తక్కువగా ఉందన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న తమ సమస్యలు వెంటనే ప్రభుత్వం సానుకూల దృష్టితో ఆలోచించి పరిష్కరించాలన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -- ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఈనెల 11న జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కమలాపూర్ ఎంపిడివో గుండె బాబు సూచించారు. కమలాపూర్ రైతు వేదిక యందు ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్ లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామాలలో గల పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నికలు సజావుగా నడిచే విధంగా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునే విధంగా ఎన్నికల నిబంధనలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారులు ముందు రోజే ఎన్నికల సామాగ్రి తీసుకొని వారికి కేటాయించిన పోలింగ్ అధికారులతో వారి యొక్క ఎన్నికల కేంద్రానికి చేరుకోవాలని, వాటికి సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారు మండల కార్యాలయానికి వచ్చి దరఖాస్తు ఫారాన్ని రిటర్నింగ్ అధికారుల నుండి తీసుకొని వారి ఓటు హక్కును మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వినియోగించుకోవాలని తెలియపరచడం జరిగింది. అదే విధంగా కౌంటింగ్ ఏజెంట్లు గానీ, పోలింగ్ ఏజెంట్లు గానీ వారికి సంబంధించిన దరఖాస్తు ఫారాలు అవసరమైనచో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుండి పొందవచ్చునని తెలియపరచడం జరిగింది. రిటర్నింగ్ అధికారులు అందరూ మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ వేళలలో మీకు అందుబాటులో ఉంటారని సూచించారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు... ఎస్ఐ తిరుపతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు. ఆదివారం మండలంలో స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎస్ఐ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించడంతో పాటు మద్యం అక్రమ రవాణా, ధన పంపిణీకి అడ్డుకొనేందుకు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని అన్నారు. అనుమానిత వాహనదారుల డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. హెల్మెట్, లైసెన్స్, వాహన పత్రాలు లేని వారి పై కేసులు నమోదు చేస్తున్నామని వివరించారు. ప్రజలు చట్టాలను గౌరవించి, రోడ్డు భద్రతకు సహకరించాలని ఆయన కోరారు.



## ఓసి సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఓసి ఛలో వరంగల్ సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని, ఓసి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఓసి జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. నర్సంపేట పట్టణము యందు రెడ్డి శుభకార్య ప్రాంగణం కార్యాలయంనందు ఆదివారం ఓసి సింహ గర్జన సభ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటులో కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఓసి జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని చలో వరంగల్ ఓసి మాట్లాడుతూ రెడ్డి వైశ్య బ్రాహ్మణ మార్వాడి కమ్మ వెలుమా కులస్తుల ఓసిల బీద బడుగు వర్గాల ప్రజలకి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ మరియు రాష్ట్రస్థాయి ఓసి ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా మరియు ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ వారి కి ఆదయపరిమితి ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలి. ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 నుండి 70కి తగ్గించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకములు ఓసి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వర్తింపచేయాలి ఓసి జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అని పలు డిమాండ్లు ప్రభుత్వానికి ప్రకటిస్తూ 11 జనవరి2026 ఆదివారం సాయంత్రం 03:00 గంటలకి ఓసి కుల బాంధవులు లక్ష మందితో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానం హనుమకొండ యందు చలో వరంగల్ ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఓసీ కుల బాంధవులు పురుషులు మహిళలు పలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఓసి కుల బాంధవులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంది గోపాల్ రెడ్డి, ఎర్ర యాకోబు రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్లు రావు, వద్దే చిరంజీవి, దుబ్బ శ్రీనివాస్ గుప్తా, శింగిరికొండ మాధవ శంకర్ గుప్త, మేడవరపు కమలాకర్ రావు, ముడుంబై మాధవాచార్యులు, చకిలం కృష్ణమూర్తి గుప్తా, దుబ్బ రమేష్ గుప్తా, బందారుపల్లి చెంచారావు పల్లె శ్రీనివాస్ రెడ్డి, దోమకుంట్ల ప్రకాష్, మద్దెన పెల్లి ఉపేందర్ గుప్త, శింగిరికొండ రవీందర్ గుప్తా, బొమ్మన పెల్లి కేశవరెడ్డి, మోతే సంపత్ రెడ్డి, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, జంగా తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని పాత ముగ్దంపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బండారి సత్యం , నన్ను మాస కుమారస్వామిలు దశబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం రాకపోవడంతో నిరాశకు లోనై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్, మంచిక రమేష్, పోలేపల్లి రమేష్, దొనికల చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు..

## పార్టికి వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవు

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగ పని చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నుమాస వీరస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల శ్రీనివాస్ అన్నారు. మండల పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ గ్రామంలో చేలా మని అవుతున్న ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌కి అమ్ముడు పోయారని ఆరోపించారు. స్థానిక పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు పలికిన నేపథ్యంలో బండారి సత్యం, ననుమాస కుమారస్వామికి నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపల్లి భిక్షపతి, మంచిక బంటీ, డోనికల భార్గవ్, మదాసీ రమేష్, కట్టూరి లక్ష్మణ చారి, ఆలువాల స్వామి, బోత్త, జన్నురమేశ్ , సంపత్, మదాశి రమేష్, సెంకేసి రంజిత్, హోలీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హోంగార్డుగా రాంబాబు

ఖానాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ఖానాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రాంబాబు ఉత్తమ సేవలందించినందుకు గాను ఆదివారం 63వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీట్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా హోంగార్డు రాంబాబు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఖానాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది రాంబాబుకు అభినందనలు తెలిపారు.

## కార్మిక హక్కుల రక్షణకు సమగ్ర పోరాటం తప్పనిసరి



.... గోదావరి ఖని, ప్రభాత వార్త:

.... సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు మెదక్ జిల్లాలో ఈనెల 7 నుంచి 9 వరకు జరగనున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా సిఐటియు ప్రతినిధుల బృందం శనివారం మెదక్‌కు వెళ్లారు... జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావుతో కలిసి తుమ్మల రాజిరెడ్డి బృందానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విలీనం చేసి, కార్మికులను యాజమాన్యం ఆధీనంలోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మెదక్ మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చెయ్యడానికి పెద్దపల్లి జిల్లా నాయకత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. తుమ్మల రాజారెడ్డి, ఎరవల్లి ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, జి.జ్యోతి, ఎన్.బిక్షపతి, యం.రామాచారి, మేదరి సారయ్య, మెండె శ్రీనివాస్, డి.కొమరయ్య, వెంకటేశ్వర్లు, వంగల శివరాం రెడ్డి, జనార్ధన్, పెద్దపల్లి శేషి, అబ్దుల్ అభిబ్ తదితరులు ఉన్నారు.

## కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం

గోదావరి ఖని , ప్రభాత వార్త:



.అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు టి. రత్నకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వై. మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి జి. అంజయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో ఉద్యమాలు, త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కలిపి నాలుగు కోడ్లుగా మార్చడం కార్మిక వర్గంపై దాడి అని తీవ్రంగా విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ–అమిషా ప్రభుత్వం పెద్ద పారిశ్రామిక వర్గాలకు అనుకూల విధానాలు అవలంబిస్తూ, కార్మిక హక్కులను తగ్గించే చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను మూసివేయడం, పెద్ద పారిశ్రామిక వేత్తలకు అప్పగించడం వల్ల లక్షలాది కుటుంబాలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని తెలిపారు. గత నెల 25 నుంచి అమల్లోకి తెచ్చిన నాలుగు కోడ్లు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే నల్లచట్టాలు” అని వారు అన్నారు. ఈ చట్టాలు కార్మికుల హక్కులను, భద్రతను, ప్రశ్నించే స్వరాన్ని పూర్తిగా అణచివేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నాలుగు కోడ్లకు వ్యతిరేకంగా శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నాలుగు కార్మిక కోడ్లును ఎత్తివేసి, 29 కార్మిక చట్టాలను మళ్లీ అమలులోకి తెచ్చేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు తప్పవు” అని రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎం. రాయమల్లు, ఎం. పోచమల్లు, జి. రాములు, సామల అనసూర్య, వెంకటలక్ష్మి, లక్ష్మి, రాజేశ్వరి, లత, కె.రాము, చంద్రగిరి శంకర్, కుర్తి లింగం, కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాకాహార ర్యాలీ

మంథని ప్రభాతవార్త:

శాఖహారం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని మాంస హారాన్ని వదిలేయాలని మంథని కి చెందిన మహాదేవ పిరమిడ్ ధ్యానులు గోదావరి ఖని లో శాఖ హర ర్యాలీ నిర్వహించారు. ఆదివారం గోదావరిఖనిలో నిర్వహించిన ఆత్మీయ మేగా శాఖాహార ర్యాలీలో పాల్గొ న్నారు. ధ్యాన జగత్తు, పిరమిడ్ జగత్తు అనే నినాదంతో ర్యాలీ నిర్వహిం చారు. మహదేవ్ పిరమిడ్ నిర్వాహకులు కొమురవెల్లి సునీత విజయ్ కుమార్ మాట్లాడుతూ శాకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పిరమిడ్ ధ్యానులు ప్రేమలత , కొమురోజు రమ్య, పుష్పలత, మనేమ్మ, రమ, రాపర్తి ఉమ, పద్మ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:






జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు గతంలో పెద్దపల్లి జిల్లాలో నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా క్రీడాకారులు శేషి కుమార్, మనస్వి రావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.లక్ష్మణ్, డాక్టర్ వేల్పుల కుమార్ తెలిపారు. అదేవిధంగా జూనియర్ విభాగం నుంచి వై.నిఖిల్, నాగజ్యోతిలు జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు సంఘ బాధ్యులు వరల్డ్ కప్ కోచ్ ఇ.నరేష్, డాక్టర్ భూపాలపల్లి నారాయణ, డాక్టర్ వేల్పుల సురేందర్, ఎండి.షఫీ, ఉమా మహేశ్వర్, తిరుపతి రెడ్డిలు అభినందించారు.

## గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ ఎన్నిక

గోదావరి ఖని, ప్రభాత వార్త:





.....గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా సర్వసభ్య సమావేశం గోదావరిఖనిలోని విశ్వభారతి పాఠశాల సెమినార్ హాల్లో ఘనంగా జరిగింది. రాష్ట్ర గోపా నాయకులు ముఖ్యంగా ఈ సమావేశంలో పాల్గొని గౌడల ఐక్యత సాధించేందుకు ప్రతి ఒక్క గౌడ బిడ్డ కృషి చేయాలని కోరడం , గౌడ హాస్టల్స్ విద్యార్థుల మేలుకోసం ప్రత్యేక జీవిత విధానం అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోపా కమిటీ ఎన్నికలను నిర్వహించి నియామకాలు పూర్తిచేశారు. మండల అధ్యక్షులుగా మండ రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బంధారపు యాదగిరి గౌడ్, కోశాధికారిగా కొక్కిస దేవేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వీరగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట రాజేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, మేడగోని రాజమోళి గౌడ్, గాదర్ల కొమురయ్య గౌడ్, పెరుమాళ్ళ శ్రీనివాస్ గూడ్ల పేర్లు గుర్తింపు పొందినవిగా ఉన్నాయి. కార్యనిర్వాహక కార్యదర్శులుగా మాచిడి మహేందర్ గౌడ్, ముక్క రాజయ్య గౌడ్, దాసరి రఘు గౌడ్, సేకుర్తి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి నారాయణ గౌడ్లు నియమితులు. కార్యవర్గ సభ్యులుగా గాబైరగోని రవీందర్ గౌడ్, పైడిపల్లి అశోక్ గౌడ్, పూదరి దత్త గౌడ్, కెక్కెర్ల ప్రశాంత్ గౌడ్ తదితరులు ఎంపిక అయ్యారు. గౌరవ సలహాదారులుగా మెరుగు శంకర్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్ నియమితులు. ఎన్నికల అధికారి గా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అమరగాని నర్సయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపెల్లి ఇంచార్జి బత్తిని సత్యనారాయణ గౌడ్, కోశాధికారి పరకాల మురళి గౌడ్ తదితరులు పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కొత్త కమిటీ గౌడల సమస్యల పరిష్కారం, ఐక్యతకు శక్తివంతమైన ముందడుగు అని భావిస్తున్నారు.

## కోదండ రామాలయంలో భక్తి శోభ

గోదావరి ఖని, ప్రభాత వార్త: ...



. రామగుండం కోదండరామాలయంలో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయం పరిసరాలు భక్తి ఘోషలతో మార్మోగాయి. పూజల అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు పూలదండ, శాలువాతో ఘన సన్మానం చేశారు. స్వామివారి తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ అధ్యక్షుడు గుమ్మడి కుమారస్వామి, నాయకులు దీటి బాలరాజు, మహంకాళి స్వామి, ఎండీ ముస్తఫా, కోదండరామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, జిల్లా సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, ఎన్ ఎస్ యూ ఐ రామగుండం అధ్యక్షులు దాసరి విజయ్, నాయకులు నేరెళ్ల రమేష్ గౌడ్, నాయకురాళ్లు సమ్మెట స్వప్న, తూమ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులపై అన్యాయమే.

గోదావరిఖని ,ప్రభాతవార్త: ..



.. సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఖిబి1) ఇన్‌చార్జ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికుల పట్ల జరుగుతున్న అన్యాయాలను తక్షణమే సరిచేయాల్సిందిగా సింగరేణి యాజమాన్యం, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. .... 28 ఏళ్లుగా పెన్షన్ పెంపు లేదు.. ˇఇది ద్రోహం! ...ˇసుమారు 28 సంవత్సరాలుగా పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెరగలేదు. నేటికీ చాలా మంది రిటైర్డ్ కార్మికులు నెలకు వందల రూపాయలే పొందుతున్నారు. ఈ ధరలకు అది ఏ పనికీ రాదు” అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది 5 పెన్షన్ పెంపు – గతంలో అమలు చేసే నిబంధనను కూడా పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ˇకనీసం ..15,000 పెన్షన్ ఇవ్వాలిˇమాకు కావాల్సింది ఉపకారం కాదు.. హక్కు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీస పెన్షన్‌ను వెంటనే ..15,000కి పెంచాలి. అలాగే 50 కరువు భత్యాన్ని పెన్షన్‌లో కలపాలి” అని రఫీ స్పష్టం చేశారు. ... వైద్య పరిమితిలో వివఉన్నతాధికారులకు రూ.25 లక్షల మెడికల్ లిమిట్.. కార్మికులకు మాత్రం రూ.8 లక్షలే ఇది ఘోర అన్యాయం” అని ఆయన మండిపడ్డారు. గనుల్లో పనిచేసి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొనే వారు కార్మికులేనని, అందరికీ అధికారుల్లాగే రూ.25 లక్షల వైద్య పరిమితి ఉండాలని డిమాండ్ చేశారు. గాట్యుటీ బకాయిలను వెంటనే చెల్లించాలిˉఎరిగిన రూ. 20 లక్షల గ్రాట్యువిటీని 2018 నుంచి అమలు చేయడం తప్పు అని రఫీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మార్చి 2016 నుంచే వర్తింపజేయాల్సిందని, ఆ కాలానికిˇ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

## అయ్యప్ప గుడిలో పూజలు చేసిన డిసిసి అధ్యక్షుడు



సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలను ఆదివారం సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రమేష్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, గురుస్వామి సాయిరీ మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోను అందించారు. సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయాన్ని ఎనిమిది నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించడం ఎంతో శ్రమతో కూడినదని, అయ్యప్ప దయతో అందరూ సుఖ సంతోషాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, అమీరీశెట్టి తిరుపతి, పన్నాల తిరుపతి, ఆకుల రాములు, ముస్థాల రవీందర్, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు

## 9న ఘనంగా విజయ్ దివాస్

. గోదావరి ఖని, ప్రభాత వార్త:

.....తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని ఖివిజయ్ దివాస్ఖిగా ఘనంగా నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. నవంబర్ 29న ఖిదీక్షా దివాస్ఖిను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగాˇవిజయ్ దివాస్ˇ పేరుతో పండుగలా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని అన్నారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ గారు తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు.

# గుర్తుల గుర్తించుకో...

# మీ ఓటు మాకే....!

### ఇళ్లల్లో అభ్యర్థుల ప్రచారం,,,,,,,,,,,,,,,,,,
### ఊళ్ళల్లో వాహనాలతో మైకుల మోత,,,,,,
### పోటా పోటీగా ప్రచారాలతో పల్లెలు హీట్!





**మల్యాల, ప్రభాత వార్త** ఎప్పుడెప్పుడాని ఎదురుచూసిన సర్పంచ్ ఎన్నికలకు లీడర్లు, క్యాడర్లు, క్యాండేట్లు పల్లెబాట పట్టి ఇంటింటికి వెళ్లి తమకే ఓటు వేయాలని, తమ "గుర్తు" ను మర్చిపోవద్దని వేడు కుంటున్నా రు,, మొన్న టిదాకా మూగ బోయిన ఊర్లు అభ్యర్థులకు ఎన్నికల గుర్తు లను ప్రకటించడంతో పోటాపోటీగా మైకుల వాహనాలతో మోత మోగి స్తున్నారు, దీంతో పల్లెలన్నీ మైకుల మోతలో బంధి అయ్యాయి, గుర్తును గుర్తించు కోవాలని, అభ్యర్థిని మర్చిపోవద్దని రికార్డింగ్ సాంగ్స్ తో పల్లెలన్నీ మునిగి తేలు తున్నాయి, పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు ఉప సంహరణ ప్రక్రియ ముగిసి, వెనువెంటే రంగంలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటా యించడంతో ఒక్కసారిగా పల్లెలన్నీ వేడెక్కాయి, సర్పంచ్ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం ఎలాగైనా సర్పంచ్ కుర్చీ దక్కించుకోవాలని ప్రచారాలకు ఖర్చులకు వెనుకాడడం లేదు, నామినేషన్ వేసినప్పటినుండి అభ్యర్థులు ఓటర్లను కూడగట్టుకోవడం, హామీలతోపాటు నజరాలను కూడా ప్రకటించుకోవడం జరిగింది, రెండో విడత ఎన్నిక ఈనెల 14 ఉండగా, శనివారం రోజు సర్పంచ్ ,వార్డు సభ్యులకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగానే, తమ గుర్తుల కోసం ఎదురు చూసారు, మధ్యాహ్నాం మూడు తర్వాత అధికారులు అభ్యర్థులకు నిబంధన మేరకు గుర్తులను కేటాయించారు, దీంతో తమ గుర్తుల పేరిట ప్రచారాస్త్రాలను ఆగ మేఘాల మీద వేగవంతం చేశారు, ఇందుకు ప్రచార సామాగ్రి,తగు ఆస్త్రాల ను కూడా సిద్ధం చేసుకుని, గెలుపు కోసం పోరాడుతున్నారు, అయితే, పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితమే అయినప్పటికీ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం మల్యాల మండలంలో తమ అభ్యర్థుల గెలుపు కోసం ఇప్పటికే అన్ని విధాల రూట్ మ్యాప్ రూపొం దించగా, మిగిలిన అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులు ,స్నేహితులతో కలిసి ఇంటింటా తిరిగి ప్రచారం మొదలుపెట్టారు, అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించడం వల్ల ఆయా గుర్తులను ఫ్లెక్సీ ల తో ముఖ్య కూడళ్ళలో ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రచార రథాలపై మైకుల మోత మోగిస్తున్నారు, ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్ది గ్రామాల్లో ఏ సంధి చూసినా ఓటర్లతో అభ్యర్థుల ప్రచారస్రాలు, మైకుల మోతలు హోరెత్తిస్తున్నాయి,

---

# చొప్పదండి వార్త



## నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు గతంలో విద్యను అభ్యసించిన సుమారు వందమందికి పైగా విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని వారి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు పలువురు వైద్యులు పలు సూచనలు చేశారు అనంతరం పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేశారు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా కేపీ ఎన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా మధు కృష్ణ కోశాధికారిగా ఈ శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి నవోదయ ఉపాధ్యాయ సిబ్బంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేసిన అభివృద్ధి పనులను వివరించారు

---

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన అక్షయ పాఠశాల విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త,



రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు మండలంలోని,ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, ఆర్ ప్రవస్థి ఎంపికైనట్లుగా, పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు తెలిపారు. కరీంనగర్ మండలం బొమ్మకల్ ఫంక్షన్ హాల్ లో, విశ్వం ఎడ్యుకేట్ ఆధ్వర్యంలో, ఆదివారం నిర్వహించిన, ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో, ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థిని, ఆర్ ప్రవస్థి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపిక కాగా, ఈ సందర్భంగా అబాకాస్ పోటీల్లో సత్తా చాటిన రాష్ట్రస్థాయికి, ఎంపిక అయిన, విద్యార్థిని ఆర్ ప్రవస్థి ని,పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో అత్యున్నతులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు గత రెండు పర్యాయాలు కూడా రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని తెలిపారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు

---

## అబాకస్ పోటీలలో సెయింట్ మదర్ తెరిసా విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ తెలిపారు ఈ మేరకు పాఠశాల విద్యార్థులు పి వైష్ణవి ఏకృతిక ఎం అశ్విత లు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రోత్సాహక బహుమతులను పొందినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఫాదర్ కరస్పాండెంట్ నాగోదు వినోద్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో అత్యున్నతులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

---

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

చొప్పదండి ప్రభాతవార్త,



డిసెంబర్ 8వ నుండి ఖమ్మంలో జరిగే స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ (అండర్ 17 ఇయర్స్) విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టుకు చొప్ప దండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల విద్యార్థి బి అభిమన్యు (10వ తరగతి) ఎంపికైనాడని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని విద్యార్థిని,శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను అభినందిస్తూ ఈ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్సీ హాస్టల్ సంక్షేమ అధికారి ఏ సత్యనారాయణ, విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తున్న అభిమన్యు ను అభినందించారు.

---

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎస్సై నరేష్ రెడ్డి




**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నిర్వహించే సర్పంచ్ వార్డు స్థానాల ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ రాగంపేట గ్రామాలలో సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడారు ఓటర్లు ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎన్నికల అయ్యేంతవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకునేలా సహకరించాలని కోరారు

---

## మహిళ పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్సై



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులను నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ స్వర్ణలత ప్రియాంక శ్రీజాలను ఎస్సై నరేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ మేరకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఉన్న మహిళ బ్లూ కొట్టు సిబ్బందికి స్వీయ రక్షణ నైపుణ్యాల అభివృద్ధి నిరసనకారుల నిర్వహణపై గల చర్యలపై మహిళా కానిస్టేబుల్ లకు శిక్షణ అందించగా చొప్పదండిస్టేషన్ నుండి స్వర్ణలత ప్రియాంక శ్రీజాలు శిక్షణ పూర్తి చేసుకొని రావడంతో వారిని అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారికి సూచించారు

## ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి:

. సీఐ వెంకటేశ్వర్లుచందుర్తి లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

చందుర్తి ప్రభాతవార్త పంచాయితీ ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు చందుర్తి సీఐ, వెంకటేశ్వర్లు అన్నారు..ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం,నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం



వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్ఐ లు జిల్లె ల రమేష్, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## అధిష్టానానికి కట్టుబడి పనిచేస్తా

బిజెపి సర్పంచ్ అభ్యర్థి సిరికొండ శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవా

భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి కట్టుబడి పని చేస్తానని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, చందుర్తి సర్పంచ్ అభ్యర్థి సిరికొండ శ్రీనివాస్ అన్నారు, చందుర్తి బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా తాను, సత్తయ్య నామినేషన్ వేయగా తనను అభ్యర్థిగా ప్రకటించడం సంతోషకరమన్నారు, బిజెపి అధిష్టానికి కట్టుబడి పనిచేస్తూ ముందుకు వెళ్తానన్నారు, గతంలో తాను సర్పంచ్ గా పనిచేసిన హయంలో చేసిన అభివృద్ధి పనులే మళ్లీ ఇప్పుడు సర్పంచ్ గా గెలిపిస్తాయని అన్నారు. గతంలో తన హయంలో రైతు వేదిక నిర్మాణం, స్మశాన వాటిక, గ్రామపంచాయతీ కార్యాల భవన నిర్మాణ మరమ్మత్తు పనులు, సీసీ రోడ్ల నిర్మాణం, పాఠశాల భవనాల నిర్మాణ ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాసరావు సహకారంతో నిరుపేదలకు ఉచిత వైద్య సహాయం అందజేయడం జరిగిందన్నారు. పార్టీ ఆదేశం మేరకే ముందుకు వెళ్తామన్నారు.

## ఆశల.. యాసంగి..!

వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతాంగం

సాగుకు సిద్ధం చేస్తున్న పొలాలు

నారుమడులు పోసి, మరికొన్ని చోట్ల వేసిన నాట్లు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

యాసంగి పై ఆశలు పెట్టుకొని రైతాంగం సాగుకు సిద్ధమయ్యారు. ఖరీఫ్లో వంట సాగు కన్నీళ్లు పెట్టించగా, పీ సీసన్ పై రైతులు గంపడాశతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే వరి పంట సాగు కోసం పొలాల్లో దున్ని సిద్ధం చేయగా మరోవక్క నారు మాడులు పోశారు. కొన్ని గ్రామాల్లో వరినా ట్లు సైతం వేస్తున్నారు. స్థానిక సర్పంచి ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే, మరో ప్రక్క వ్యవసాయ పనులను సైతం పూర్తి చేస్తున్నారు. అదేవిధంగా ఖరీఫ్ లో పండించిన వరి పంట దాన్యమును కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించేందుకు ఉన్నప్పటికీ యాసంగి సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.యాసంగి పంటల సాగుకు వ్యవసాయ శాఖ అధి కారులు యాక్షన్ ప్లాన్ ఖరారు చేశారు. రాజన్న సిరి సిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్నా చెరువులు, కుంటలు ప్రా జెక్టుల్లో సాగు నీరు సమృద్ధిగా ఉండడంతో దానికి అనుగుణంగానే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. జిల్లాలో 1.94 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా వేశారు. ఇందులో వరి 183 ఎకరాల్లో సాగు చేస్తారని, అంచనా వేశారు. మొక్క జొన్న 2135 ఎకరా లు, నువ్వులు 490 ఎకరాలు, పొద్దుతిరుగుడు 1107 ఎకరాలు, కందులు 375 ఎకరాలు, వేరుశనగ 35 ఎక రాలు, పెసర 81ఎకరాలు, చెరుకు 20ఎకరాలు, జొన్న నాలుగు ఎకరాలు, ఇతర పంటలు 6745 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనాలు వేశారుజిల్లాలో 1.93 లక్షల ఎకరాల్లో పంటల సాగు అంచనా ఉండగా,వరి 1.83 లక్షల ఎకరాలు ఉంటుందని అంచనా వేశారు. సాగుకు కావలసిన ఎరువులు, విత్తనాలు అధికారులు సిద్ధం చేశారు. యాసంగి సాగుకు సంబంధించి 1.93 లక్షల ఎకరాల్లో వేసే పంటలకు ఎరువులు 45312మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. యూరియా 23128 మెట్రిక్ టన్ను లు, డీఏపీ 3562 మెట్రిక్ టన్నులు, ఎస్సికేవస్ 12211 మెట్రిక్ టన్నులు,



ఎంవోపీ 4885 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్పీ 1526 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలకు వచ్చారు. ప్రస్తుతం సింగిల్విండోల వద్ద యూరియా 994153 మెట్రిక్ టన్నులు, డీఏపీ 179.2 మెట్రిక్ టన్నులు, ఎన్పీకేఎస్ 1526.07 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 281.9 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్ పీ 124.5 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ వద్ద యూరి యా 1498,275 మెట్రిక్ టన్నులు, డీఏపీ 800 మెట్రిక్ టన్నులు, ఎన్పీకేఎస్ 163 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయి. వ్యవసాయ అధికారులు అవసరమ య్యే విత్తనాలు, ఎరువులను కూడా సిద్ధం చేశారు.మెట్ట ప్రాంతమైన జిల్లాలో సమృద్ధిగా కురిసిన వర్షాలతో యాసంగి సాగుకు నీరు పుష్కలంగా ఉంటుందని భరోసాతో రైతాంగం ఉన్నారు. వానాకాలం సీజన్ ప్రారం భంలో వర్షాలు కురవక రైతులు ఇబ్బందులు పడ్డారు. అల్పపీడన ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలు సిరిసిల్ల, వేములవాడ మూలవాగులు ఉధృతంగా ప్రవహించడంతో మిడ్ మానేరుకు జలకళ వచ్చింది. జిల్లాలోని ఎగువమానేరు, నిమ్మపల్లి ప్రాజెక్ట్, అనంతా రం ప్రాజెక్టుతో పాటుఖారీ చెరువులు, కుంటలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. మిడ్ మానేరులో 27.55 టీఎంసీల సామర్థ్యానికి 27.401 టీఎంసీల నీరు ఉంది. వేములవాడ మూలవాగు, సిరిసిల్ల మానేరు వాగు బ్యాక్ వాటర్ తోకళకళలాడుతోంది. యాసంగిలో రైతులు పండించే పంటలకు ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే అధికంగానే వర్షాలు పడ్డాయి. నవంబరు వరకు సాధారణ వర్షపాతం 829.6 మిల్లీమీట ర్లకు 966. మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కోనరావుపేట 1027.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. యాసంగి సాగును రైతు ఆశలతో సిద్ధమయ్యారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మూడపల్లి సర్పంచ్ అభ్యర్థి

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి బీఆర్ఎస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి, మాజీ ఉపసర్పంచ్ పుల్కం రాజేశ్వరి రవి ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, మూడపల్లి సర్పంచ్ స్థానం జనరల్ మహిళ కావడంతో కాంగ్రెస్ పార్టీ తరపున బాణాల లావణ్య రవీందర్ రెడ్డిని పోటీలో తెలిపారు, లావణ్య గెలుపు కోసం రవిని స్వబ్దంగా ఉంచేందుకు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యంగా ముందుకు సాగి రవిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు, లావణ్య గెలుపు కోసం పనిచేస్తామని పుల్కం రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, డైరెక్టర్ పుల్కం లచ్చయ్య నాయకులు అనంతరెడ్డి, పుల్కం మల్లేశం, నక్క లక్ష్మణ్, దామోదర్ రెడ్డి ఉన్నారు.

## రుద్రంగి లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

రుద్రంగి ప్రభాతవార్త :



తెలంగాణలో డిసెంబర్ 11న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతను ఏర్పాటుచేస్తున్నామని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో పోలీసు బలగాలతో గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పోలీస్కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారిగా నిఘా, పర్యవేక్షణ ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎన్నికలుసజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో అనుమతి లేకుండా ప్రచారాలు, ర్యాలీలు నిర్వహించవద్దన్నారు. ఎన్నికల కోడ్అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన వారికిస్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. గ్రామంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం,డబ్బుపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కోసం ఉద్యోగుల నిరీక్షణ

. కోనరావుపేట ప్రభాతవార్త



కోనరావుపేట మండల పరిషత్ అధికారుల అలసత్వంతో ఎన్నికల విధులునిర్వర్తించే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఉదయం 10 గంటల వరకు ఉద్యోగులు కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయానికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చారు. తీరా వచ్చాక అధికారులు ఎవరూ లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశానికి వెళ్లి మధ్యాహ్నం 1230 గంటలకు వచ్చారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల అధికారి కల్పన. ఇతర సిబ్బంది ఉద్యోగుల నుంచి పోస్టల్ బ్యాలెట్లను స్వీకరించారు. మొత్తం 11 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

## సంఘం పురోగతికి పాటు పడతాం

వేములవాడ, ప్రభాతవార్త:

పద్మశాలి సంఘం పురోగతికి పాటు పడతామని సంఘం వేములవాడ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బూర గణేష్ అన్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. పద్మశాలి సంఘం అధ్యక్షునిగా బూర గణేష్, ఉపాధ్యక్షునిగా అలిశెట్టి రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా చిప్ప నవీన్, కోశాధికారిగా అలిశెట్టి రవీందర్, దైవశెట్టిగా బూర మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, పెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కోడె క్యూలైన్లు, అందులోని సిసి రోడ్డు, క్యూలైన్ ఫ్లైఓవర్, ఉచిత దర్శనం క్యూలైన్, రూ.300 ప్రత్యేక దర్శనం క్యూలైన్, వివిపి రోడ్డు, పార్వతీపురం ధర్మశాల రోడ్డు, లడ్డూ కౌంటర్, కొత్తగా ఏర్పాటు చేస్తున్న షాపులు వంటి పలు ప్రదేశాలను సందర్శించి, పరిశీలించారు.

## 18వ మహా పడి పూజలో శ్యామ్ గౌడ్

బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన అరిగే వెంకటేష్ గురు స్వామి 18వ మహా పడి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణవేణి గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అంబేడ్కర్ పార్క్ అభివృద్ధికి శ్రీకారం...

గోదావరిఖని ,ప్రభాతవార్త

: ....గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఏర్పాటు కాబోయే అంబేడ్కర్ పార్క్ అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈరోజు ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులతో కలిసి పార్క్ రూపకల్పన, సుందరీకరణ, ల్యాండ్‌స్కేప్, లైటింగ్, పాదదారులు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆర్జీ–1 ఏరియా జీఎం లలిత్ కుమార్‌కు పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. దాదాపు కోటి



రూపాయల వ్యయం, రాబోయే రోజుల్లో రామగుండం ప్రాంతంలోనే ప్రత్యేక ఆకర్షణగా పార్క్, ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామన్నారు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "అంబేడ్కర్ పార్క్ రామగుండం ప్రజలకు అందం, ప్రశాంతత, సాంస్కృతిక వాతావరణం కలిగించేలా రూపొందించబడుతుంది. ప్రజలు గర్వంగా తిరిగే స్థలంగా మారేలా ప్రభుత్వం కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటోంది" అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి శ్రీనన్న, దీటి బాలరాజు, మహంకాళి స్వామి, ఎం.డీ. ముస్తఫా, కోదండరామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా ప్రతినిధి సన్నీ భాయ్, సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, సింగరేణి ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు చేసిన రిటైర్డ్ ఉద్యోగి

మంథని ప్రభాతవార్త;



మంథని మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నా యని భావించి రిటైర్డ్ ఉద్యోగి గట్టు కృష్ణమూర్తి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి అందరి మన్ననలను పొందారు. ఆదివారం స్థానిక పెంజేరు కట్ట వీధిలో నుండి శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితిలో ఉన్న విషయాన్ని గమనించిన కృష్ణమూర్తి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. ఈ రోడ్డు ప్రమాదకరంగా ఉందని గతంలో మునిసిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు వార్డు ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు అంటున్నారు. తమ వార్డు తో ఎలాంటి సంబంధం లేకున్న రిటైర్డ్ ఉద్యోగి గట్టు కృష్ణమూర్తి తమ వీధిలో సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించడం పట్ల వార్డు ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థుల వింత ప్రచారం

మంథని ప్రభాతవార్త;

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచులు గా నామినేషన్ వేసిన వారు ఓట్లను అభ్యర్థించడంలో అనేక పాట్లు పడాల్సి వస్తుంది. సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన వారు ఉదయం, సాయంత్రం వేళలో గ్రామాల్లో ప్రచారం చేసుకుంటూ మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఇతర గ్రామాలకు వెళ్లి ప్రచారం చేసుకుంటున్నారు. మంథని మండలంలోని పలు గ్రామపంచాయతీ లోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. కాగా వారి ఓట్లు సొంత గ్రామాల్లో ఉండటంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు వారిని వెతుక్కుంటూ ఆయా గ్రామాల్లో ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని రచ్చపల్లి, సిరిపురం, దుబ్బపల్లి గుంజపడుగు, మల్లెపల్లి, విలోచవరం, పోతారం, అక్కేపల్లి, ఉప్పట్ల తదితర గ్రామాలకు చెందిన ఓటర్లు చాలామంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఒక్కో గ్రామం నుండి దాదాపు 100 నుండి 200 మంది వరకు ఇతర ప్రాంతాల్లో ఉండటంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు గ్రామంలో ఉదయం సాయంత్రం వేళలో ప్రచార నిర్వహిస్తూ మధ్యాహ్న సమయంలో వాహనాల్లో వెళ్లి వారు ఉంటున్న గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వింత పరిస్థితిని ఎదుర్కొంటున్న సర్పంచ్ అభ్యర్థులు ఓటర్ మహాశయులను కలవడానికి పడుతున్న తిప్పలతో తలలు పట్టుకుంటున్నారు.

## కాశ్మీర్ స్వీట్ హౌజ్ ప్రారంభం ..

. గోదావరిఖని ,ప్రభాతవార్త: .

. స్థానిక మార్కండేయ కాలనీలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కాశ్మీర్ స్వీట్ హౌజ్ ను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదివారం ఉదయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్వీట్ హౌజ్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలుపుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రముఖ రహదారిపై ప్రారంభమైన ఈ కొత్త స్వీట్ హౌజ్ వాణిజ్యరంగానికి మరింత చైతన్యం తీసుకురాబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సి ఎస్ ఐ సెయింట్ జాన్స్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్ కాలనీలోని సి ఎస్ ఐ సెయింట్ జాన్స్ చర్చిలో ఐజిసిసి గ్రూప్ యూత్ క్రిస్మస్ వేడుకలు సెక్రెటరీ బి.శామ్యూల్ రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఐజిసిసి గ్రూప్ చైర్మన్ రెవరెండ్ యు. సుధాకర్ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఏసు దేవుని వాక్యోపదేశం చేశారు. అనంతరం క్యాంప్ ఫైర్ నిర్వహించి, పలు క్రైస్తవ కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమం లో ఫాస్ట్ రేట్ చైర్మన్ కే.వాట్సన్, రెవరెండ్ దయాకర్, ప్రేసిబిటర్ కే. బ్యూలా వాట్సన్, ఫాస్టేట్ సెక్రటరీ పి.జాన్ సుందర్, ట్రెజరర్ డి. అబ్రహం, స్టీవార్డ్ డేవిడ్ రాజ్, జి శ్రీనివాస్, ఐ రత్నకుమారి, సునీత మోహన్ రావు, దీపిక, పాల్గొన్నారు.

## కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ప్రకాష్ ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల పదోన్నతి పై జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా నియమితులైన బండి ప్రకాష్కి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

## గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవం

. గోదావరిఖని, ప్రభాత వార్త:





. ప్రాంతీయ పత్రికారంగానికి ప్రతిష్ఠాత్మకంగా ఉండే గోదావరిఖని ప్రెస్‌క్లబ్ కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో సభ్యుల అభిప్రాయంతో ఏకగ్రీవం ప్రకటించగా, అధ్యక్షుడిగా దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ గౌడ్, కోశాధికారిగా తౌడబోయిన రాజ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సభలో పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పత్రికారంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే హక్కులు, సౌకర్యాలు సాధించుకోవడం సులభమని సూచించారు. నూతన కార్యవర్గం పత్రికారంగ అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని, ముఖ్యంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు మల్లావజ్జుల వంశీ, టిడబ్ల్యూజేయూ( 143 )జిల్లా ఉపాధ్యక్షుడు విలాసాగరపు శ్రీనివాస్ , ఆంధ్రజ్యోతి పాత్రికేయ మిత్రులు కేపీ శ్రీనివాస్, సాక్షి పాత్రికేయులు మొగిలిపాక శ్రీనివాస్ తదితరులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్ కొత్త అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి పరమైన భద్రత, శిక్షణా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. పత్రికారంగాభివృద్ధికి అందరూ కలసి పనిచేయాలని కోరారు. స్థానికంగా జర్నలిస్టుల నుండి ప్రజాప్రతినిధుల వరకు పలువురు ఈ ఎన్నికలను అభినందిస్తూ, కొత్త కార్యవర్గం రానున్న కాలంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మంథని వార్త

## ప్రచారంలో దూసుకుపోతున్న భూమయ్య



మంథని రూరల్ ప్రభాతవార్త:

కన్నాల గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కావటి భూమయ్య అందరికన్నా ప్రచారంలో ముందుగా దూసుకెళ్తున్నారు. భూమయ్య గెలుపు కోసం గ్రామానికి చెందిన అన్ని వర్గాలు వారు మద్దతుగా నిలిచి ప్రచారం చేస్తున్నారు. రైతులు, మహిళలు, యువకులు, వృద్ధులు అందరూ ఉంగరం గుర్తు గెలుపు కోసం కృషి చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో కన్నాల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని భూమయ్య ప్రజలకు హామీ ఇస్తున్నారు. భూమయ్య గెలుపు కోసం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు మద్దతుగా నిలిచి గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

## రత్నాదీప గెలుపు కోసం మహిళలు ఇంటింటి ప్రచారం



మంథని ప్రభాతవార్త;

మండలంలోని రచ్చపల్లి గ్రామపంచాయతీ లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జనగామ రత్నదీప నర్సింగరావు గెలుపు కోసం గ్రామానికి చెందిన మహిళలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుతోనే రచ్చపల్లి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు భావిస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించి గ్రామంలోని మిగిలిపోయిన అభివృద్ధి పనులను చేయించే విధంగా చూస్తామని సర్పంచ్ అభ్యర్థి జనగామ రత్న దీప ప్రజలకు హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం కోసం గ్రామంలోని వర్గాల వారు ఏకతాటి పైకి వచ్చి ఆమె గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

## గ్రామస్తుల అభిమానాన్ని చూరగొంటున్న సర్పంచ్ అభ్యర్థి

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారు విభిన్న రీతిలో ప్రచారాలు చేస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. మండలంలోని కాకర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెండ రాజయ్య తనదైన రీతిలో ప్రచారాన్ని చేసుకుంటున్నారు. రాజయ్య స్వతహాగా గ్రామంలో వంటలు చేస్తూ అందరికీ సహాయకారిగా ఉంటున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న ఒక కార్యక్రమంలో ఆయన స్వయంగా అందరికీ వంట చేయడంతో ఆయన ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. గ్రామంలో ఏ శుభకార్యం జరిగిన రాజయ్య చేతి వంట నీ అందరూ తింటారు .అందరికీ ఆయన ఉచితంగా వంట చేసి పెట్టడం పట్ల ఆయన పైన గ్రామస్తులకు ప్రత్యేక అభిమానం ఉంది. దీనిలో భాగంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెండ రాజయ్య కు గ్రామస్తులు అండగా నిలిచి మద్దతును ప్రకటించారు.

## గణపతి ఆలయంలో అభిషేకం.





**ధర్మపురి,ప్రభాతవార్త.**
సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల గణపతి దేవాలయంలో ఆదివారం అర్చకులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో గణపతి ఉపనిషత్ లతో పూజలు, హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అభిషేకం నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకవర్గం చైర్మన్ జక్కు రవీందర్,పాలక మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ రైడింగ్ తో యువకుల హల్చల్

**పరిమితికి మించి వేగం.**

**భయాందోళనలో పాదచారులు.**

**ధర్మపురి, ప్రభాతవార్త.**
ధర్మపురి పట్టణంలో కొందరు యువకులు, మైనర్లు తమ ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడ్ తోపాటు పరిమితికి మించి వేగంగా వెళ్తూ హల్చల్ చేస్తుండడంతో కొన్నిసార్లు ఇతర వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. మైనర్లైన కళాశాల విద్యార్థులు సైతం ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడ్ చేస్తుండడంతో ప్రమాదాలు జరిగితే, సదరు విద్యార్థులతో పాటు తమ తల్లిదండ్రులు సైతం బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అలాగే కొందరు బాలురు ఒకే స్కూటీ పై కొన్ని సార్లు నలుగురు కలిసి ప్రయాణిస్తుండగా,తమ వాహనం అదుపు తప్పితే వారితోపాటు ఎదురుగా వస్తున్న వాహనదారులకు సైతం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అలాగే రాత్రి వేళలో పట్టణంలోని పలు కూడళ్ల మీదుగా యువకులు అతివేగంగా ట్రిపుల్ రైడ్ చేస్తూ,పోలీస్ స్టేషన్ ముందు నుండే వెళ్తున్నప్పటికీ వారి ఆగడాలను నియంత్రించడంలో పోలీసులు సరైన చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.



ఇదిలా ఉండగా మరికొందరు యువకులు మద్యం సేవించి వాహనాలను అతివేగంగా నడుపుతూ,తోటి ప్రయాణికులను ఆందోళనకు గురి చేస్తున్నారు. మార్గమధ్యంలో సదరు యువకులకు మెల్లగా వెళ్లాలని ఎవరైనా సలహా ఇస్తే వారిపై ఎదురు తిరుగుతూ, వాగ్వాదానికి దిగుతుండడంతో వారితో మాట్లాడడానికి సైతం భయపడుతున్నారు. ధర్మపురి చెందిన కొందరు యువకులు గతంలో అతివేగంతో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఏదేమైనా సదరు ద్విచక్ర వాహనదారుల ఆగడాలను పోలీసులు నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

## మల్లన్న నామస్మరణతో మారు మోగిన మల్లన్న పేట

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**
మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు పూజారి రాజేందర్ శర్మ స్వామి వారికి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి క్యూ లైన్ లో వెళ్ళి మల్లన్నకు బండారు(పసుపు) బియ్యం,బంతి పూల దండలు సమర్పించి టెంకాయలు కొట్టి కోరిన కోరికలు తీర్చమని తమ ఇష్ట దైవాన్ని వేడుకున్నారు.కొత్త బియ్యం బెల్లంతో వండిన బోనంతో ఒగ్గు పూజారుల దమరుక నాదాలతో శివసత్తుల పూనకాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి తమ ఇష్ట దైవానికి బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో పట్నాలు వేసి మొక్కులను తీర్చుకున్నారు.ఆదివారం సుమారు 42 వేల మంది భక్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారని వివిధ సేవ టికెట్ల ద్వారా లక్ష 75 వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య, ఈవో ముద్దం విక్రమ్ గౌడ్ తెలిపారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా సి ఐ లు రామనరసింహారెడ్డి,శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఎస్సైలు ఎం కృష్ణసాగర్ రెడ్డి, రవి కిరణ్, సి సి ఎస్ ఎస్ ఐ రవీందర్, వివిధ విభాగాలకు సంబంధించిన,వైద్య సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు గ్రామస్తులు పాల్గొన్నారు

## దీక్ష దివస్ లో జర్నలిస్ట్ లు

**.పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న జర్నలిస్ట్**

**..స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చూపించింది జర్నలిస్టు**

**..హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 7.**
కేసీఆర్ దీక్ష దివస్ లో హన్మకొండ జర్నలిస్ట్ లు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.స్వరాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్ట్ పాత్ర విశిష్ట మైనది అని ఆదివారం హన్మకొండ లోని బీ ఆర్ ఎస్ కార్యాలయం లో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్ నేతృత్వంలో జర్నలిస్ట్ లతో అయన పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడు తుభారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన కేసీఆర్ గారి దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమ నిర్వహణలో భాగంగా... జర్నలిస్ట్ మిత్రులతో మాట ముచ్చట కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు జరిపిన పోరాటాన్ని, ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, 14 ఏండ్ల సుదీర్ఘ కాలం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి అండగా నిలిచి... తెలంగాణోద్యమంలో తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులని కలం కవాతు చేసి జర్నలిస్టందరికీ ధన్యవాదములు తెలిపారు ఎన్నో తెలంగాణ ఉద్యమ సంఘటనలకు జర్నలిస్ట్ లు సాక్ష్యం గా నిలిచారు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిది ఉద్యమానికి, నాటి టీఆర్ఎస్ పార్టీ కి ఉద్యమకారులను ప్రజలకు చేరువ చేసి, తెలంగాణ వాదాన్ని బలపరచిందాంట్లో జర్నలిస్ట్ ల కృషి ఎంతో ఉంది సమాజంలో జరిగే మంచి చెడును, న్యాయం అన్యాయాలను ప్రజల ముందు నిష్పక్షపాతంగా ఉంచేది కేవలం మీడియా మాత్రమే అని అన్నారు




# ధర్మపురి వార్త

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విష్ణు రెడ్డి పర్యటన




**డిసెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**
:వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో యువనేత పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 59వ డివిజన్ ఇందిరా నగర్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, యువజన నాయకుడు విష్ణు రెడ్డి సందర్శించారు. శిబిరంలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించి వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. స్థానికులు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. తరువాత 31వ డివిజన్ శాయంపేట ఇందిరా నగర్లోని ఆగాపే బాప్టిస్ట్ చర్చ్ 25వ రజతోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమ నిర్వాహకులు విష్ణు రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి దుర్మరణం

**ధర్మసాగర్ డిసెంబర్7(ప్రభాతవార్త):**
ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన శనివారం జరిగింది. ధర్మసాగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ల్యాగ రాజయ్య తండ్రి సాయిలు నివాసం ధర్మసాగర్ అను వ్యక్తి యొక్క కుమారుడు యోగేశ్వర్ అతని స్నేహితుడు శనివారం రోజున ద్విచక్ర వాహనంపై రాత్రి సమయం అందాద 12:30 గంటలకు ధర్మసాగర్ నుండి హనుమకొండకు వెళ్తూ ఉనికి చర్ల గ్రామం దాటిన తర్వాత వారు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల కల్వర్టు లో పడిపోగా యోగేశ్వర్(21)గాయాలతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని తన స్నేహితుడికి గాయాలు అయ్యాయని తెలిపారు.యోగేశ్వర్ తండ్రి రాజయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## నిజాయితీతో ఐఫోన్ ని తిరిగి ఇచ్చిన సాదిక్ అభినందించిన హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్

**డిసెంబర్ 7, ప్రభాతవార్త,**
హనుమకొండ టౌన్ :సోనియా అనే మహిళ తన ఫ్యామిలీతో నయిమ్ నగర్ ఏరియాలో షాపింగ్ కొరకు బైక్ పై వెళుతూ తన బ్యాగుతో పాటు తన 60,000 విలువ గల ఐ ఫోన్ ని పోగొట్టుకొనగా, రంగు బార్ దగ్గర పంచర్ షాప్ నడిపే సాదిక్ కు ఫోన్ దొరకగా, వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సిఐ సమక్షంలో అట్టి మహిళ కు అప్పగించినాడు. సాదిక్ నిజాయితీ కి హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తోపాటు పోలీసులు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తికలెక్టర్ పమేలా సత్పతి

## ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింవు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 1255, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1773లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కలెక్టర్ కు వివరించారు.





## ఘనంగా పారమిత చార్విఆద్యంతం అహో అనేలా వేడుకలు

*కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:*

పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఆదివారం జరిగాయి... చార్వి పేరుతో నిర్వహించిన వేడుకలు అంబరానంటాయి... చిన్నారుల ఆట పాటలు ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి.. పారమిత విద్యా సంస్థల అధినేత డా.ఇ. ప్రసాద్ రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు . విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఆనందాన్ని నింపుకుంటూ జీవన ప్రయాణాన్ని అందంగా, సుందరంగా మలచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఆత్మరక్షణ విద్యలో శిక్షణ అవసరం

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

*వేములవాడ, ప్రభాతవార్త:*

ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ విద్యలో ప్రతీ ఒక్కరికి శిక్షణ అవసరమని, ముఖ్యంగా మహిళలు, బాలికలు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలో మొదటి రాష్ట్ర స్థాయి



ఓపెన్ కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో కూడా విద్యార్థులు రాణించాలని, జీవితంలో వచ్చే ఆటు పోట్లను ఎదురించే విధంగా శక్తి సామర్థ్యాన్ని పెంపొందించేలా దోహద పడుతాయని అన్నారు. ఎల్లప్పుడూ క్రీడాకారులకు తనవంతు సహాయ, సహకారాలుంటాయని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారని, అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీయడానికి సిఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.



# ఆ సంస్కృతి సృష్టించిందే ఈటల

### -- మంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ఏం చేసావ్...?

### -- గుడులు, బడులు, రోడ్లు, దవాఖానాలు తెచ్చింది నీవు కాదు.. కేసీఆరే..!

### -- హుజురాబాద్ లో ఉనికి కోసమే... ఈటల ఆరాటం...!!

### -- ఎంపి ఈటల రాజేందర్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ధ్వజం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ సర్పంచ్ ఎన్నికల ముసుగులో మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, మేక వన్నె పులి ఈటల అని, ఆయన కొత్త డ్రామాకు తెరలేపారని కానీ ఆయనకు హుజురాబాద్ రాజకీయ చిత్రపటం పై భవిష్యత్తు లేదని, అయన ఇక్కడ ఉనికి కోసం పాకులాడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. కమలాపూర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మర్రిపెల్లి, వంగపల్లి, లక్ష్మీపూర్, కన్నూర్ గ్రామాల్లో ఆయన బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థుల తరపున ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి కి ఆయా గ్రామాల్లో జనం బ్రహ్మరథం పట్టారు. డప్పు చప్పుళ్లతో... నృత్యాలతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ బలపరుస్తున్న వారిని గెలిపిస్తే... నిధుల కోసం కొట్లాడతారని, ప్రభుత్వాన్ని అభివృద్ధిపై ప్రశ్నిస్తారని అన్నారు. బిఆర్ఎస్ ను తనను విమర్శిస్తే... మూడో స్థానం నుండి రెండో స్థానానికైనా వస్తానేమోననే ఆశ ఈటలకు ఉందని ఎద్దేవా చేసారు. నాటి ఉప ఎన్నికల్లో.. " బిడ్డా... నన్ను... సంపుకుంటారో.. సాదుకుంటారో.." అంటూ... మొసలి కన్నీరు కార్చింది ఈటల కాదా...? అని అయన ప్రశ్నించారు. తన సానుభూతి డైలాగులతో జనాన్ని ఆనాడు వంచించింది వాస్తవం కాదా...? మంగళసూత్రాన్ని చూపిస్తూ... నా భర్తను కాపాడండి అంటూ... ఎన్నికల్లో ఈటల రాజేందర్ సతీమణి తిరగలేదా...? ఇది ఆయన నేర్పిన విద్యేనని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల చేసిందేమి లేదని, గుడులు, బడులు, రోడ్లు, దవాఖానాలు, కమ్యూనిటీ హాళ్లు అన్ని చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు తాను చేసానని ఈటల చెప్పుకోవడం ఆయన దివాలాకోరు రాజకీయాలకు నిదర్శనం అని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలిచిన తర్వాత ఒక్క రూపాయి అయినా తెచ్చావా...? నిన్ను తిరస్కరిస్తేనే కదా... మల్కాజ్గిరికి వెళ్ళావు... మల్కాజ్గిరిలో నీకు ఏమి లేదు అన్నది బోధపడిందా....? మళ్ళీ హుజురాబాద్ వైపు చూస్తున్నావు... నీకు ఇక్కడ కూడా ఏమి లేదు... నిన్ను జనం ఏనాడో మరచిపోయారు అని అయన విమర్శించారు. బిసి ముసుగులో ఉన్న దొరవు... వేలకోట్ల ఆస్తులు అక్రమంగా సంపాదించుకున్న నీవు... కేవలం ఆస్తులు కాపాడుకునేందుకు బిజెపి లోకి వెళ్లిన విషయం వాస్తవం కాదా...? అని ప్రశ్నించారు. ఎర్ర చీమకు కూడా అన్యాయం చేయలేదని ప్రచారం చేస్తున్న ఈటల ఎంతో మంది అమాయకులు, దళిత, బిసి బిడ్డలపై అక్రమ కేసులు పెట్టించి పోలీసులతో చిత్రహింసలు పెట్టించారని, ఈ విషయం కమలాపూర్ ప్రజలకు బాగా తెలుసునని, ఇకనైనా ఆయన నటించడం మానుకోవాలని హితవు పలికారు. దళితుల భూములు, అసైన్డ్ భూములు కబ్జా చేసిన ఈటల దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాట్లాడుతున్నారని, అయన మాటలు ఎవరు నమ్మే స్థితిలోలేరని అన్నారు. పదేపదే కేంద్రం నుండి డబ్బులు గ్రామాలకు వస్తున్నాయని ప్రచారం చేసే ఈటల... దమ్ముంటే.. అసలు రాష్ట్రం నుండి కేంద్రానికి పన్నుల రూపంలో వెళ్తున్నది...? మళ్ళీ కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్నది...? అనేది చెప్పాలని సవాల్ చేసారు. ఢిల్లీకి రాజునని అతిగా ఊహించుకుంటున్న ఈటల, కమలాపూర్ బిడ్డగా చెప్పుకుంటూ... సొంత గ్రామానికి చేసిందేమి లేదని అన్నారు. దురదృష్టవశాత్తూ ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలకు నమ్మి ప్రజలు మోసపోయారని, ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, పింఛన్లు 4 వేలు ఇవ్వలేదని, తులం బంగారం ఇవ్వలేదని రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ వస్తుందని, వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేయడం ఖాయమని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

